# ప్రజా తపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 64 శుక్రవారం 21 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-





## విదేశీ సంస్థల చేత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఆక్స్‌ఫాం

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

విదేశీ విరాళాల నియంత్రణ చట్టం క్రింద లైసెన్స్ పునరుద్ధరణ కోసం విదేశీ సంస్థల ద్వారా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఆక్స్‌ఫాం ఇండియా సంస్థ ప్రయత్నించిందని సీబీఐ ఆరోపించింది. ఈ లైసెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరించకపోవడంతో తన కార్యకలాపాలను కొనసాగించేందుకు ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ఆ సంస్థ ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆరోపించింది. ఈ సంస్థపైనా, దాని సభ్యులపైనా నమోదు చేసిన ప్రథమ సమాచార నివేదిక లో ఈ ఆరోపణలు చేసింది. ఈ సంస్థ ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ పునరుద్ధరణ కోసం దరఖాస్తు 2022 జనవరిలో తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే.ప్రభుత్వేతర సంస్థ ఆక్స్‌ఫాం ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనలను ఉల్లంఘించినట్లు సీబీఐ సోమవారం ఎఫ్‌ఐఆర్‌ను నమోదు చేసింది. ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్స్ పునరుద్ధరణ కోసం విదేశీ సంస్థల సహకారం తీసుకోవాలని ప్రయత్నించిందని తెలిపింది. యూరోపియన్ యూనియన్, అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్, ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, యూరోపియన్ దేశాల ద్వారా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రయత్నించిందని తెలిపింది. ఈ సంస్థకు వస్తున్న నిధులతో ఆందోళనలకు మద్దతిస్తోందని పేర్కొంది. విదేశాల నుంచి వచ్చిన నిధుల్లో 20 శాతం మాత్రమే అడ్మినిస్ట్రేటివ్ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడానికి అనుమతి ఉందని, ఈ నిబంధనలను ఉల్లంఘించి, 33 శాతం నిధులను వినియోగిస్తోందని తెలిపింది.ఆదాయపు పన్ను శాఖ గత ఏడాది సెప్టెంబరులో ఆక్స్‌ఫాం ఇండియా, సెంటర్ ఫర్ పాలసీ రీసెర్చ్ సంస్థల్లో సర్వే నిర్వహించింది. ఆక్స్‌ఫాం ఆఫీస్ బేరర్ల స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. ఆ సంస్థ ఫైనాన్షియల్ డాక్యుమెంట్లను, ఈ-మెయిల్ ఉత్తర, ప్రత్యుత్తరాలను పరిశీలించింది. ఈ అంశాలపై దర్యాప్తు జరపాలని సీబీఐని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నెల 5న ఆదేశించింది. మనీలాండరింగ్ జరిగిందేమో గుర్తించడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు

02

## దస్తగిరికి కోర్టు నోటీసులు

**వివేకా హత్య కేసు విచారణలో**

**మరో కీలక పరిణామం**

**ప్రాణహానీ అంటూ దస్తగిరి**

**సంచలన వ్యాఖ్యలు**

**ప్రజా తపన ,హైదరాబాద్:**



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాల్ చేస్తూ వైఎస్ భాస్కర్‌రెడ్డి వివేకా పీఏ కృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. దస్తగిరి బెయిల్ రద్దు చేయాలని, దస్తగిరిని సీబీఐ అధికారులు అప్రూవర్‌గా మార్చారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో విచారణకు రాగా.. దస్తగిరిని అప్రూవర్‌గా మార్చవద్దని భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు.. ఈ కేసుకు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడు దస్తగిరికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మూడు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

వైఎస్ భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేయడంతో పాటు ఎంపీ అవినాష్ రెడ్డిని విచారిస్తోంది. ఈ నేపథ్యంలో భద్రతపై దస్తగిరి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు ప్రాణాహానీ ఉందంటూ కడప ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి నుంచి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు సెక్యూరిటీని పెంచాలని కోరారు. దీంతో దస్తగిరికి పోలీసులు భద్రత పెంచారు. దస్తగిరికి రక్షణగా ఇప్పటికే ఉన్న కానిస్టేబుల్‌తో పాటు మరో ఐదుగురు పోలీసుల సిబ్బందితో రక్షణ

02



## రాజ్‌నాథ్‌కు కరోనా

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

దేశంలో కరోనా కేసుల సంఖ్య పెరుగుదల ఆందోళన కలిగిస్తోంది. తాజాగా కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కరోనా బారిన పడ్డారు. గురువారం ఆయనకు స్వల్ప లక్షణాలు ఉండటంతో కరోనా పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఆయన వైద్యుల సూచన మేరకు హోం క్వారంటైన్‌లో విశ్రాంతి తీసుకుం టున్నారు. రాజ్‌నాథ్ సింగ్ గురువారం భారత వాయుసేన కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి ఉంది.కరోనా పాజిటివ్‌గా తేలడంతో ఈ కార్యక్రమానికి ఆయన దూరంగా ఉన్నారు. రాజ్‌నాథ్ సింగ్

02

## పీఎం శ్రీ పథకానికి 6448పాఠశాలలు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**



ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ పాఠశాలల) పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా మొదటి దశలో మొత్తం 6448 పాఠశాలలు ఎంపికయ్యాయి. వీటిలో తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 1205 ప్రభుత్వ పాఠశాలలు ఎంపికయ్యాయి. ఎంపికైన స్కూళ్ల జాబితాకు కేంద్ర విద్యాశాఖ ఏప్రిల్ 18న ఆ మేరకు ఆమోదముద్ర వేసింది. వీటిలో ఏపీ నుంచి 623 పాఠశాలలు ఎంపిక కాగా, తెలంగాణ నుంచి 543 పాఠశాలలు ఉన్నాయి. ఏపీ నుంచి ఎంపికైన వాటిలో 33 ఎలిమెంటరీ పాఠశాలలు ఉండగా, 629 సెకండరీ/సీనియర్ సెకండరీ పాఠశాలలు ఉన్నాయి. ఇక తెలంగాణ నుంచి ఎంపికైన వాటిలో 56 ఎలిమెంటరీ పాఠశాలలు కాగా, 487 సెకండరీ/సీనియర్ సెకండరీ పాఠశాలలు ఉన్నాయి. సమానత, అందుబాటు, నాణ్యత, ఇన్‌క్లూజన్‌తో సహా అన్నిస్థాయిల్లో విద్యార్థులు సంపూర్ణమైన అభివృద్ధి సాధించేందుకు ఈ స్కూళ్లు తోడ్పాటునందించనున్నాయి. ఈ పథకాన్ని కేంద్రప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ 7న ఆమోదించిన సంగతి తెలిసిందే. దేశవ్యాప్తంగా 14,500 స్కూళ్లను అభివృద్ధి చేసేందుకు కొన్ని మార్గదర్శకాలను నిర్దేశిస్తూ వాటి ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని అన్ని రాష్ట్రాల పాఠశాలలకు అవకాశమిచ్చింది. కేంద్రప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ చాలెంజ్ పోర్టల్ ద్వారా స్కూళ్లు స్వయంగా వీటికి దరఖాస్తు చేసుకున్నాయి. ఈ దరఖాస్తులను మూడుదశల్లో పరిశీలించి తుది ఎంపికను ఖరారు చేశారు.నిర్దేశిత బెంచ్‌మార్క్ ఆధారంగా పాఠశాలలను కేంద్రం గుర్తించింది. కేంద్ర విద్యాశాఖ నిబంధనల ప్రకారం అర్బన్ స్కూళ్లు 70 శాతానికిపైగా, గ్రామీణ ప్రాంత స్కూళు 60 శాతానికిపైగా స్కోరు సాధించగలిగితేనే పీఎంశ్రీ పథకానికి అర్హమైనవిగా గుర్తించారు. పాఠశాలలను కేంద్ర విద్యాశాఖ బృందాలు భౌతికంగా కూడా సందర్శించి నిర్దేశిత ప్రమాణాలతో ఉన్నాయో లేదో పరిశీలించిన తరువాతే

02

## తొక్కిసలాటలో 80మంది మృతి

**ప్రజా తపన ,న్యూఢిల్లీ:**

యెమన్‌లో తీవ్ర విషాదం జరిగింది. రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించిన ఓ దాతృత్వ కార్యక్రమంలో భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 80 మందికిపైగా ప్రజలు చనిపోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. రంజాన్ మాసం ముగింపు రోజుల సందర్భంగా యెమన్ రాజధాని సనా నగరంలో ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకుంది.పవిత్ర రంజాన్ మాసం

02



## బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బీఐ

**ముంబాయి**

మీకు కూడా సహకార బ్యాంకుల్లో ఖాతా ఉంటే, ఈ వార్తను తప్పక చదవండి. గత కొన్నేళ్లుగా బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంటోంది. దీంతో కొన్ని బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బీఐ రద్దు చేసింది. ఇది మాత్రమే కాదు, సెంట్రల్ బ్యాంక్ కొన్ని పెద్ద బ్యాంకులపై భారీ జ రి వ మా నా ల ం విధించింది. రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య వల్ల

02



## విదేశీ సంస్థల చేత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఆక్స్‌ఫాం

(మొదటిపేజీ తరువాయి)

నివేదించాలని కూడా ఆదేశించింది.ఆదాయపు పన్ను శాఖ కనుగొన్న అంశాల ఆధారంగా సీబీఐ ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. విదేశీ నిధులను దారి మళ్లించడం కోసం నిబంధనలను ఉల్లంఘించడానికి ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఈ సంస్థ ప్రయత్నించిందని తెలిపింది. ఈ సంస్థ ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పునరుద్ధరణ కాకపోవడంతో విదేశీ నిధులను సేకరించడం సాధ్యం కాదు. ఎఫ్‌సీఆర్ఏ లైసెన్స్ పొందడం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఐర్లాండ్ ఎంబసీని ఆక్స్‌ఫాం ఇండియా ఆశ్రయించినట్లు ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తులో వెల్లడైంది. ఆక్స్‌ఫాం మాజీ సీఈఓ అమితాబ్ బెహర్ 2022 ఫిబ్రవరి 15న రాసిన ఈ-మెయిల్‌లో ఈ విషయం ఉన్నట్లు తెలిసింది. బొగ్గు పరిశ్రమలకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించే విధంగా స్థానిక యూనియన్లను రంగంలోకి దించడం కోసం ఎన్విరానిక్స్ ట్రస్ట్‌కు ఆక్స్‌ఫాం ఇండియా నిధులను సమకూర్చినట్లు వెల్లడైంది.

## రాజ్‌నాథ్ సింగ్ కు కరోనా పాజిటివ్

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ మనోజ్ పాండేతో కలిసి ఆర్మీ కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నిన్న జరిగిన కేబినెట్ భేటీలో ఆయన పాల్గొన్నారా? లేదా? అనేది తెలియాల్సివుంది. మరోవైపు దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో కొత్తగా 12,591 కోవిడ్ కేసులు నమోదు కాగా, వైరస్ బారిన పడి 40 మంది మృతి చెందారు. బుధవారం నమోదైన కేసులతో పోల్చితే 20 శాతం పాజిటివ్ కేసులు పెరిగాయి. కేంద్ర వైద్యారోగ్య శాఖ గణాంకాల ప్రకారం దేశంలో ప్రస్తుతం 65,286 యాక్టివ్ కేసులు నమోదయ్యాయి. కేరళ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, గుజరాత్, ఢిల్లీ, హరియాణ, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు పెరుగుతున్నాయి. దేశంలో రోజువారీ పాజిటివిటీ రేటు 5.46 శాతంగా ఉంది. ఈ కేసుల్లో ఒమిక్రాన్ సబ్‌వేరియంట్ బాధితులే ఎక్కువగా ఉన్నట్లు వైద్యారోగ్యశాఖ వర్గాలు తెలిపాయి.

## దస్తగిరికి కోర్టు నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

కల్పించారు. ఆయన ఇంటి సమీపంలోనూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని దస్తగిరి మీడియాకు తెలియజేశారు.

వైఎస్ వివేకానందరెడ్డి హత్య వెనుక ఉన్న ప్రముఖుల పేర్లు వెల్లడించి సంచలనం సృష్టించిన దస్తగిరి.. రెండు సార్లు వాంగ్మూలం ఇచ్చిన సంగతి తెలిసిందే. అక్టోబరులో ఏ-1 నిందితుడిగా ఎర్ర గంగిరెడ్డిని, ఏ-2గా సునీల్ యాదవ్, ఏ-3గా ఉమాశంకర్‌రెడ్డి, ఏ-4గా దస్తగిరిని పేర్కొంటూ పులివెందుల కోర్టులో సీబీఐ ప్రాథమిక చార్జిషీటు దాఖలు చేసింది. అనంతరం దస్తగిరి అప్రూవర్‌గా మారారు. ఆ తర్వాత కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి సన్నిహితుడు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిని సీబీఐ అరెస్టు చేసింది. అతన్ని ఐదో నిందితుడిగా చేర్చుతూ జనవరి 31, 2022న రెండో చార్జిషీటును పులివెందుల కోర్టుకు సమర్పించింది. ఆ క్రమంలోనే దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని వ్యతిరేకిస్తూ ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిని కోర్టు కొట్టివేస్తూ దస్తగిరి అప్రూవర్‌గా మారడం సరైందేనని నిర్ధారించింది. ఆ నేపథ్యంలో అప్పట్లో దస్తగిరి రెండోసారి వాంగ్మూలం ఇచ్చారు.

## తొక్కిసలాటలో 80మంది మృతి

(మొదటిపేజీ తరువాయి)

ముగింపు రోజైన ఈదుల్ ఫితర్ పర్వదినానికి రెండు రోజుల ముందు యెమన్‌లో ఈ భారీ విషాద ఘటన జరిగింది. "కనీసం 85 మంది చనిపోయారు. 322 మంది గాయపడ్డారు" అని తొక్కిసలాట తర్వాత సనా జిల్లా హౌతి సెక్యూరిటీ అధికారులు వెల్లడించారు. మృతుల్లో మహిళలు, చిన్నపిల్లలు కూడా ఉన్నారు. ఓ స్కూల్‌లో ఈ ఆర్థిక సాయాన్ని పంపిణీ చేస్తుండగా ఈ ఘటన జరిగిందని తెలుస్తోంది.ఒక్కొక్కరికి 5,000 యెమనీ రియాల్స్ (సుమారు రూ.740)ను పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారని అక్కడి ప్రత్యక్ష సాక్షులు రాయిటర్స్‌తో చెప్పారు. తొక్కిసలాట తర్వాత ఈ కార్యక్రమ నిర్వాహకులైన ఇద్దరు వ్యాపారులను అక్కడి భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. విచారణ ప్రారంభించారు. ఘటన జరిగిన ప్రాంతంలో భద్రతా బలగాలు మోహరించాయి. తమ వారికి ఏమైందోనని చూసేందుకు వచ్చిన వారిని కూడా అక్కడికి అనుమతించడం లేదు. మృతదేహాలను, గాయపడిన వారిని అక్కడి అధికారులు, సహాయక సిబ్బంది ఆసుపత్రులకు తరలిస్తున్నారు.యెమన్‌లో జరిగిన ఈ తొక్కిసలాట విషాద దృశ్యాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్నాయి. తొక్కిసలాట జరిగిన ప్రాంతంలో మృతదేహాలు పడి ఉన్నట్టు ఈ వీడియోల్లో కనిపిస్తోంది. ఈ ఘటనలో వందలాది మంది గాయాల పాలయ్యారు.తమ వారిని చూసేందుకు ఆసుపత్రుల వద్దకు వందలాది మంది చేరుకుంటున్నారు. అయితే భద్రతా దళాలు వారిని అడ్డుకుంటున్నాయి.2014 అంతర్యుద్ధం తర్వాత యెమన్‌లో పేదరికం పెరిగిపోయింది. ఇరాన్ మద్దతిస్తున్న హౌతి రెబల్స్ ఆధీనంలో ప్రస్తుతం సనా నగరం ఉంది.

## ఒంట్లో రక్తాన్ని అమ్మి కూతురికి వైద్యం! కానీ చివరకు..

**భోపాల్**

గుండెలపై పెట్టుకుని అల్లారు ముద్దుగా పెంచుకున్న తన గారాల పట్టి మంచంపై జీవశ్చవంలా పడి ఉండటాన్ని ఆ తండ్రి జీర్ణించుకోలేకపోయాడు. ఎలాగైనా కూతురు లేచి నడవాలని ఇల్లూ, పొలం, ఆస్తులు.. తనకు కలిగిన దంతా అమ్మి వైద్యం చేయించాడు. ఐనా విధి ఆ తండ్రి ప్రయత్నాన్ని చిన్న చూపు చూసింది. చివరికి తిండికి కూడా కరువైపోగా.. తన ఒంట్లో రక్తాన్ని అమ్మి కుటుంబం కడుపునింపాడు. కాలానికి ఎదురీదాలని ఆ తండ్రి చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమవడంతో చివరికి ఆశువులు బాశాడు. ఈ విషాద సంఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. మృతుడి కూతురు తెలిపిన వివరాల ప్రకారం..మధ్యప్రదేశ్‌లోని సాత్నా జిల్లా ట్రాన్స్‌పోర్ట్ నగర్‌కు చెందిన ప్రమోద్ గుప్తా అనే వ్యక్తికి భార్య, అనుష్కా గుప్తా (17) అనే కుమార్తె ఉన్నారు. ప్రమోద్ స్థానికంగా ఓ దుకాణం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. భార్య, పిల్లలతో సంతోషంగా ఉన్న వీరి కుటుంబం రోడ్డు ప్రమాదం అనుకోని మలుపు తిప్పింది. ఐదేళ్ల క్రితం కూతురు అనుష్కా గుప్తా రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో అనుష్కా ప్రాణాలతో బయటపడ్డా, వెన్నెముక దెబ్బతినడంతో మంచానికే పరిమితమైంది. కూతురును మామూలు మనిషిని చేయడానికి ప్రమోద్ దాచుకున్న డబ్బుతో పాటు ఆస్తులు, దుకాణం, ఇల్లు కూడా అమ్ముకున్నాడు. అయినా కూతురు ఆరోగ్యం మెరుగుపడలేదు. తీవ్రంగా కుంగిపోయిన ప్రమోద్ కనీసం తినడానికి కూడా తిండి లేని పరిస్థితి దాపురించడంతో పలుమార్లు రక్తం విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మరింత కుంగిపోయిన ప్రమోద్ వేకువజామున కూతురికి ఫోన్ చేసి, తనకు చావు తప్ప వేరే మార్గం కనిపించడం లేదని చెప్పి ఫోన్ పెట్టేశాడు. అనతరం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని కూతురు అనుష్కా గుప్తా గుండెలవిసేలా రోధించింది.నిజానికి అనుష్కా గుప్తా పదో తరగతిలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆమెను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం నుంచి ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని అప్పట్లో హామీ కూడా ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ సాయం అందించినవారులేదు.

## పీఎం శ్రీ పథకానికి 6448పాఠశాలలు

(మొదటిపేజీ తరువాయి)

ఎంపిక చేశారు. మన రాష్ట్రం నుంచి అందిన దరఖాస్తుల్లో మొత్తం 662 స్కూళ్లను పీఎంశ్రీ పథకానికి ఎంపిక చేశారు. వీటిలో 33 ప్రాథమిక పాఠశాలలుండగా 629 సెకండరీ, సీనియర్ సెకండరీ స్కూళ్లు ఉన్నాయి.పాత పాఠశాలలను ఆధునిక మౌలిక సదుపాయాలు, పరికరాలతో అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మోడల్ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నది కూడా ఈ పథకం మరో లక్ష్యం. దాదాపు 14,500 పాఠశాలలను ఈ రీతిలో అభివృద్ధి చేయనున్నారు. ఈ పాఠశాలలను దశలవారీగా స్మార్ట్ తరగతులతో తీర్చిదిద్దనున్నారు. ఈ పథకం కింద ప్రయోగశాలలు, స్మార్ట్ క్లాస్‌రూములు, గ్రంథాలయాలు, క్రీడా సదుపాయాలు, ఆర్ట్ రూములు కల్పిస్తారు.వీటిద్వారా నూతన విద్యావిధానంలో నిర్దేశించుకున్న ప్రమాణాలకు అనుగుణంగా పాఠశాల విద్యను బలోపేతం చేయనున్నారు. విద్యార్థులు గుణాత్మక విద్యతో నిర్దేశిత సామర్థ్యాలను పెంపొందించుకోగలుగుతారు. చదువులను భారంగా కాకుండా ఇష్టంగా కొనసాగిస్తారు. కేంద్రం నిధులు అందించే ఈ పాఠశాలలన్నీ నూతన విద్యావిధానాన్ని అనుసరించి కొనసాగుతాయి. మొత్తం నిధుల్లో కేంద్ర ప్రభుత్వం 60 శాతం ఇస్తే మిగతా నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని కేంద్ర విద్యాశాఖ పేర్కొంది. ఎంపికైన స్కూళ్ల జాబితాను కేంద్రం ఏర్పాటుచేసిన పోర్టల్‌లో ఉంచడంతోపాటు ఆయా రాష్ట్రాల విద్యాశాఖ కార్యాలయాలకు పంపింది.దేశవ్యాప్తంగా పీఎంశ్రీ (స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం కింద 9 వేల పాఠశాలలను ఎంపిక చేసినట్లు కేంద్ర విద్యాశాఖ ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి, అధునాతన స్కూల్స్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలవిద్యను తీర్చి దిద్దడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి 2.5 లక్షల పాఠశాలల నుంచి దరఖాస్తులు రాగా.. వీటిలో నుంచి 9 వేలను ఎంపిక చేసింది. ఆహ్లాదకర వాతావరణం, ఆధునికపద్ధతుల్లో బోధన ఉంటే పాఠశాలల్లో మెరుగైన ఫలితాలను రాబట్టవచ్చనేది కేంద్రం యోచన.ఈ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రత్యేక కరిక్యులమ్‌తో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. వీటికి అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ప్రయోగశాలలు, క్రీడా సామగ్రి, సిలబస్‌కు అనుగుణంగా డిజిటల్ తరగతి గదులు, ఆర్ట్ స్టూడియోలను ఏర్పాటు చేస్తుంది. పోటీ ప్రపంచానికి తగినట్లు విద్యార్థులను తీర్చిదిద్దుతారు. ఏపీ నుంచి 662 పాఠశాలలు ఎంపికయ్యాయి. త్వరలోనే పథాకానికి ఎంపికైన పాఠశాలల జాబితాలను కేంద్రం వెల్లడించనుంది. గ్రామస్థాయి విద్యార్థులకు కూడా జాతీయ స్థాయి విద్యాప్రమాణాలను అందుబాటులోకి తేవచ్చని, విద్యార్థుల ప్రతిభకు మరింత పదును పెట్టి, ఉపాధి మార్గాలకు పాఠశాల దశలోనే పునాదులు వేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ పథకం కింద ఎంపికైన పాఠశాలలకు మూడేళ్లలో రూ.46 లక్షలు అందిస్తారు.పీఎంశ్రీ కింద ఎంపికైన బడుల్లో సొంత భవనాలు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, సౌరవిద్యుత్ ఏర్పాటు, కాయగూరల తోట ఏర్పాటు, ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దడం, శుద్ధజలం, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ(ఐసీటీ) ల్యాబ్, డిజిటల్ గ్రంథాలయం, క్రీడలకు ప్రోత్సాహం, నాణ్యమైన విద్యతోపాటు ఇంటర్‌నెట్ సదుపాయం, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ, వృత్తివిద్యా కోర్సులు, నైపుణ్యాభివృద్ధి వంటివాటికి నిధులను వాడుకోవచ్చని కేంద్రం పేర్కొంది. స్కూల్ దశ నుంచే ఒకేషనల్ కోర్సులను ప్రోత్సహిస్తారు. విద్యార్థి డిగ్రీకి వచ్చేసరికి ఏదో ఒక రంగంలో ఉపాధి పొందేలా తీర్చిదిద్దాలన్న జాతీయ విద్యావిధానం?2020కి అనుగుణంగా ఈ పథకాన్ని తెచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. ప్రతీ పాఠశాల సమాచారాన్ని డ్రిస్టిక్ట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్(యూడైస్ ప్లస్)లో నమోదు చేస్తున్నారు. దీని ఆధారంగానే పీఎంశ్రీ పథకానికి ఎంపిక చేస్తారు. యూడైస్‌లో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, బోధన విధానాలు, కొన్నేళ్లుగా టెన్త్‌లో వస్తున్న గ్రేడ్లు, ఇతర క్లాసుల్లో వస్తున్న విద్యార్థుల మార్కుల వివరాలు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, సహకారం, అందుతున్న నిధులతోపాటు ఆ స్కూల్‌కు కావాల్సిన అదనపు గదులు, చేయాల్సిన మరమ్మతులు, ఇతర మౌలిక సదుపాయాల సమాచారాన్ని పొందుపరుస్తారు

## బ్యాంకుల లైసెన్స్ రద్దు చేసిన ఆర్‌బీఐ

(మొదటిపేజీ తరువాయి)

సహకార బ్యాంకులు గరిష్ట నష్టాలను చవిచూస్తున్నాయి. మరోవైపు సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకుంది.మార్చి 31తో ముగిసే 2022-23 ఆర్థిక సంవత్సరానికి ఎనిమిది సహకార బ్యాంకుల లైసెన్స్‌ను ఆర్‌బీఐ రద్దు చేసింది. నిబంధనలు పాటించని బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ 114 సార్లు జరిమానా విధించింది. సహకార బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను వేగంగా విస్తరించాయి. అయితే ఈ బ్యాంకుల్లో అక్రమాలు వెలుగులోకి రావడంతో ఆర్బీఐ కఠిన చర్యలు తీసుకుంది. ఈ బ్యాంకుల ద్వంద్వ స్థితి, బలహీనమైన ఫైనాన్సింగ్ వ్యాపారం కారణంగా, ఈ సహకార బ్యాంకులు స్థానిక రాజకీయ నాయకుల జోక్యంతో సమస్యను ఎదుర్కొంటున్నాయి. నిబంధనలను ఉల్లంఘిస్తున్న నేపథ్యంలో సహకార బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ చర్యలు ప్రారంభించింది . గత ఏడాది కాలంలో ఎనిమిది బ్యాంకుల లైసెన్సులను రద్దు చేశారు.

ఈ బ్యాంకుల లైసెన్స్ రద్దు :

1. ముధోల కో-ఆపరేటివ్ బ్యాంక్
2. మిలాత్ కో-ఆపరేటివ్ బ్యాంక్
3. శ్రీ ఆనంద్ కో-ఆపరేటివ్ బ్యాంక్
4. రూపి కో-ఆపరేటివ్ బ్యాంక్
5. దక్కన్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్
6. లక్ష్మీ కో-ఆపరేటివ్ బ్యాంక్
7. సేవా వికాస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్యాంక్
8. బాబాజీ డేట్ ఉమెన్స్ అర్బన్ బ్యాంక్

తగినంత మూలధనం లేకపోవడం, బ్యాంకింగ్ నియంత్రణ చట్టాన్ని పాటించకపోవడం వంటి కారణాలతో ఆర్‌బీఐ ఈ బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది. భవిష్యత్తులో ఆదాయం తగ్గే అవకాశం ఉన్నందున ఈ బ్యాంకుల లైసెన్స్‌లు రద్దు చేయినట్టుగా ప్రకటించింది. గత కొన్నేళ్లుగా సహకార బ్యాంకింగ్ రంగంపై ఆర్‌బీఐ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసింది. సెంట్రల్ బ్యాంక్ 2021-22లో 12 సహకార బ్యాంకులు, 2020-21లో 3 సహకార బ్యాంకులు, 2019-20లో రెండు సహకార బ్యాంకుల లైసెన్స్‌లను రద్దు చేసింది.

## కోడికత్తి కేసు విచారణ 27కి వాయిదా

**ప్రజా తపన ,అమరావతి**



విశాఖ ఎయిర్ పోర్టులో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన కోడికత్తిదాడి కేసులో తదుపరి విచారణ 27వ తేదీకి వాయిదా వేశారు జడ్జి ఆంజనేయులు. న్యాయాధికారుల బదిలీల్లో భాగంగా జడ్జి ఆంజనేయులు కడపకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జడ్జి ఆసక్తికరవ్యాఖ్యలు చేశారు. ఈ కేసు విచారణ చేస్తున్నందున తనకు కోడికత్తి కేసు జడ్జిగా పేరు వచ్చిందన్నారు. తన లిమిట్స్ తనకు ఉన్నాయని.. చట్ట ప్రకారం వెళ్లాల్సి ఉందన్నారు. ఎవరి మనసు నొప్పించి ఉంటే అంటూ...రెండు చేతులు ఎత్తి నమస్కరించారు. ఇరువర్గాలు వాదనలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతీయలని లేదని.. త్వరగా కేసు విచారణ కి పనిచేశానన్నారు. కేసు 27వ తీదేకి వాయిదా వేశారు. వచ్చే వాయిదా నుంచి కొత్త జడ్జి కేసు ను విచారిస్తారని తెలిపారు. ఈ విచారణలో ఎన్ఐఏ వాదనలు వినిపించాల్సి ఉంది. గత విచారణలో బాధితుడు జగన్ తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మరో వైపు తాను కోర్టుకు రాకుండా మినహాయింపు ఇవ్వాలని సీఎం జగన్ దాఖలు చేసుకున్న పిటిషన్ పైనా వాదనలు జరిగాయి. నిందితుడు జనుపల్లి శ్రీనివాసరావు తరపున వాదిస్తున్న లాయర్ సలీం తన వాదనలు వినిపించారు. కోర్టుకు హాజరు కాకుండా మినహాయింపు ఇవ్వడానికి ట్రాఫిక్ కారణం అని సీఎం జగన్ చెప్పడం సమంజసం కాదన్నారు. వివాహాలు ఇతర ప్రైవేట్ కార్యక్రమాలకు సీఎం హాజరుఅవుతున్నప్పుడు కూడ ట్రాఫిక్ స్థంభిస్తోందని అయితే కోర్ట్ కు రావటానికి ఉన్న అభ్యంతరం ఎందుకని కోడికత్తి కేసు న్యాయవాది సలీం ప్రశ్నించారు.కోర్ట్ ముందు జగన్ హాజరుకావాల్సిందేనని ఆయన అన్నారు.జగన్ కు మినహాయింపు ఇచ్చే అవకాశం చట్ట ప్రకారం లేదని చెప్పారు. న్యాయమూర్తి బదిలీ కారణంగా కేసు విచారణను 27వ తేదీకి వాయిదా వేసినట్లు చెప్పారు. గత విచారణ సందర్భంగా మీడియాతో మాట్లాసిన లాయర్ సలీమ్ రావాలి జగన్, చెప్పాలి సాక్ష్యం.. అక్కడే ఈ కేసు ఆగిపోయిందని లాయర్ అబ్దుల్ సలీమ్ అన్నారు. ఎయిర్ పోర్టు ఆఫీసర్ దినేష్ కుమార్ వాంగ్మూలం ఇచ్చారని, ఇప్పుడు సీఎం జగన్ కోర్టుకు వచ్చి వాంగ్మూలం ఇవ్వాలన్నారు. కానీ జగన్ కోర్టుకు రాకుండా పిటిషన్ వేసి గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. పోలీసులు కూడా కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని, నిందితుడిపై 307 సెక్షన్ పెట్టకూడదని, ఈ కేసు ఎన్ఐఏకు ఇవ్వడం కూడా వాదిస్తున్నారన్నారు.

## మరో 9 రోజుల పాటు

## 'జగనన్నే మా భవిష్యత్',

**అమరావతి**



జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఈ నెల 29వ తేదీ వరకు కొనసాగించాలని వైసీపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎమ్మెల్యేలు, సమన్వయ కర్తలకు పార్టీ కేంద్ర కార్యాలయం సమాచారం పంపించింది. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న అపూర్వ స్పందన, ప్రజలు భాగస్వామ్యం అవుతున్న తీరుతో సంతోషిస్తున్న వైసీపీ పార్టీ.. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమ షెడ్యూల్ ను మరో 9 రోజుల పాటు పొడిగించింది. జగనన్నే మా భవిష్యత్ రాష్ట్రవ్యాప్తంగా హుషారుగా సాగుతోంది. ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని జోరుగా చేస్తున్నారు. ఇంటింటికి వెళ్లి జగన్ పాలనలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు, వారు పొందుతున్న లబ్ధిని అడిగి తెలుసుకుంటున్నారు. గత టీడీపీ పాలనకు, వైసీపీ పాలనకు మధ్య వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రజల అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ స్టిక్కర్ అతికించి, వైఎస్ జగన్ కు మద్దతుగా 82960 82960 నంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపిస్తున్నారు. అనంతరం వారితో సెల్ఫీలు దిగుతున్నారు. ఇలా రోజూ లక్షలాది మంది నుండి 82960 82960 నంబర్ కు మిస్డ్ కాల్స్ వస్తున్నాయి. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని వైసీపీ నాయకులు చెబుతున్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఇంత పెద్ద ఎత్తున ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించలేదని అంటున్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్తున్నామని, ప్రతి కుటుంబం స్పందనను సేకరిస్తున్నామని, ప్రతి ఒక్కరికీ వైసీపీ పాలన తీరుతెన్నులు వివరిస్తున్నామని వైసీపీ నాయకులు చెబుతున్నారు. 12 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 84 లక్షల కుటుంబాలను కలిసి జగన్ ప్రభుత్వ పథకాల గురించి వివరించినట్లు వైసీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. జగన్ పాలనపై ప్రతి ఒక్కరి స్పందన రికార్డు చేస్తున్నామని నాయకులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రజలు తమ సొంత, తమ పిల్లల భవిష్యత్తు కోసం జగన్ ను మరోసారి సీఎం ను చేయాలన్న కోరికతో ఉన్నారని, దానికి 63 లక్షలకు పైగా మిస్డ్ కాల్సే నిదర్శనమని అంటున్నారు. ఈ కార్యక్రమం మరి కొన్ని రోజులు పెంచితే మరిన్ని కుటుంబాలకు చేరువ అవుతామని ధీమాగా చెబుతున్నారు.రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఓటరుకి ప్రభుత్వం నుండి అందాల్సిన సేవలు అన్నింటినీ అందిస్తున్నామని వైసీపీ నాయకులు చెబుతున్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారని కొనియాడుతున్నారు. శ్రీకాకుళం నియోజకవర్గంలో మాట్లాడిన మంత్రి ధర్మాన ప్రసాదరావు.. తమ పాలనలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని తెలిపారు. నాడు-నేడు పేరిట స్కూల్స్ గొప్పగా అభివృద్ధి చెందాయని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఆధునిక సంకేతికత అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని వెల్లడించారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు.

# ఏపీకి మరింత పెరిగిన ఆర్థిక కష్టాలు

**విజయవాడ :**

నిధులు లేకపోవడం వల్ల విద్యా దీవెన పథకం బటన్ నొక్కడాన్ని వాయిదా వేశామని ఆంధ్రప్రదేశ్ సీఎస్ జవహర్ రెడ్డి చాలా స్పష్టంగా ప్రకటించారు. ఈ పథకం కోసం దాదాపుగా రూ. 700 కోట్లు కంటే ఎక్కువ అవసరం ఉంది. ఇవి కూడా ప్రభుత్వం వద్ద లేకపోవడం వల్ల పథకాన్ని వాయిదా వేశామని సీఎస్ ప్రకటించారు. నిజానికి ఈ ఆర్థిక సంవత్సరాన్ని ఏపీ ప్రభుత్వం అప్పుతోనే ప్రారంభించింది.ఏ రాష్ట్రానికీ కొత్త ఆర్థిక సంవత్సరంలో అప్పులకు కేంద్రం పర్మిషన్ ఇవ్వలేదు.కానీ ఏపీ ప్రభుత్వానికి రూ. మూడు వేల కోట్లు అప్పునకు పర్మిషన్ ఇచ్చింది. ఆ మొత్తం తొలి మంగళవారంలోనే తెచ్చుకున్న ప్రభుత్వం వీలైనంత వరకూ సామాజిక పెన్షన్లు, జీతాలు, రిటైరైన ఉద్యోగుల పెన్షన్లకు చెల్లించిది. కానీ ఇంకా కొంత పెండింగ్‌లో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపు అప్పుల పర్మిషన్ ఇంకా కేంద్రం ఇవ్వలేదు. దీంతో ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా మారింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆర్థిక సంవత్సరానికి ఆ రాష్ట్ర జీఎస్డీపీని బట్టి.. ఎన్నిఅప్పులు తీసుకోవచ్చో ఖరారు చేస్తుంది. ఆ మేరకు ఆర్బీఐ వద్ద బాండ్లు వేలం వేసి అప్పులు తీసుకోవచ్చు. అయితే ఇటీవల కేంద్రం నిబంధనలు మార్చింది. అంతకు ముందు ఏడాదిలో పరిమితికి మించి అప్పులు చేసి ఉంటే... ఆ మొత్తాన్ని తగ్గించి తర్వాత ఏడాదిలో అనుమతి ఇస్తున్నారు. ఈ లెక్కలు స్పష్టంగా ఉండటం కోసం అనుమతులు ఆలస్యం అవుతున్నాయి. ఏపీ ప్రభుత్వం ఆర్బీఐ వద్ద తీసుకున్న అప్పులే కాకుండా కార్పొరేషన్ల పేరుతో బ్యాంకుల వద్ద నుండి ఇతర ఆర్థిక సంస్థల వద్ద నుండి కూడా రుణాలు సమీకరిస్తోంది. వీటిని బడ్జెట్ లో చూపించకపోవడం వివాదాస్పదం అవుతోంది. ఈ వివరాలు కావాలని కేంద్రం అడుగుతోంది. కానీ ఇవ్వడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ లెక్కలన్నీ స్పష్టంగా ఇస్తేనే ఈ ఏడాది అప్పుల పరిమితిని కేంద్రం నిర్ణయించే అవకాశం ఉంది. ఆ తర్వాతే ఆర్బీఐ నుంచి ఇప్పులు పుట్టే అవకాశం ఉంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కంటే ముందే సంక్షేమ పథకాలకే ప్రాధాన్యం ఇస్తోంది. ఎన్నికష్టాలు ఎదురైనా సమయానికి బటన్ నొక్కుతున్నానని సీఎం జగన్ తరచూ చెబుతూంటారు. అయితే ఇటీవలి కాలంలో నిధుల కొరతతో సమయం దాటిపోంది. బటన్ నొక్కిన పథకాలకు కూడా నిధులు చాలా ఆలస్యంగా పడటమో..ఇంకా పడకపోవడమో జరుగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. దాదాపుగా అన్ని జిల్లాల్లో పథకాలకు డబ్బులు అందలేదనే లబ్దిదారుల సంఖ్య లక్షల్లో ఉంటోందన్న వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో కొత్తగా మీట నొక్కాల్సిన పథకాలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో వివిధ పనుల కోసం కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వీటన్నింటినీ తొక్కి పెట్టడం వల్ల కొండలా పేరుకుపోయాయన్న అభిప్రాయం వినిపిస్తోంది. వీటిని కొద్ది కొద్దిగా క్లియర్ చేయడానికి కూడా ప్రభుత్వానికి వెసులుబాటు లేకుండా పోయింది. ఈ ఆర్థిక సమస్యలను ఏపీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఆదాయాన్ని పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. అయితే అభివృద్ధి పనుల మీద పెట్టే ఖర్చులు తగ్గిపోవడం.. ఏపీలో వ్యాపార వ్యవహారాలు.. తగ్గిపోవడంతో ఆదాయం పెద్దగా పెరగడం లేదు. మద్యం మీదవచ్చే ఆదాయం దాదాపుగా రూ. ఇరవై వేల కోట్లకు చేరుకున్నా.. నాలుగేళ్ల కిందట ఉన్న ఆదాయం అంతే ఉంది. కానీ ఖర్చులు మాత్రం ఊహించనంతగా పెరిగాయి. ఈ పరిస్థితుల్ని అధిగమించడానికి కేంద్రం సాయం కోసం ఏపీ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో ఇబ్బందులు ఉన్నా.. కనీసం అప్పులైనా ఇప్పించాలని కోరుతున్నారు. ఈ మేరకు ఎప్పటికప్పుడు అదనపు అప్పుల కోసం అనుమతి తెచ్చుకుంటూనే ఉన్నారు. అయితే ఇందు కోసం పదే పదే ఢిల్లీ యాత్రలు చేయాల్సి వస్తోంది. మొదట్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెళ్లేవారు.. తర్వాత సీఎం వెళ్లారు.. ఇప్పుడు ఏపీసీఎస్ ఆ బాధ్యత తీసుకుంటున్నారు.

# మళ్లీ కరోనా టెన్షన్...

**ఏలూరు :**

మళ్లీ కరోనా టెన్షన్ మొదలైంది..ఇప్పటికే ఢిల్లీ సహా కేరళ , మహారాష్ట్ర లను టెన్షన్ పెడుతున్న వైరస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా కలకలం రేపుతోంది. ప్రస్తుతం ఏపీ వ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరిస్తోంది కరోనా మహమ్మారి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొత్తగా మరో ఏడు కేసులు నమోదు కావడంతో. జిల్లావ్యాప్తంగా పాజిటివ్ వచ్చిన వారి సంఖ్య 54కి చేరడం ఆందోళన కలిగిస్తోంది..జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో కోవిడ్ కేసుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. ప్రతికూల వాతావరణమే రోజు రోజుకు పెరుగుతున్న కేసులకు కారణం అని చెప్పారు. దీంతో ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. జిల్లావ్యాప్తంగా ఫీవర్ సర్వే నిర్వహిస్తోంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యి 20 లక్షల బూస్టర్ డోస్‌లు కావాలని కేంద్రానికి లేఖ రాసింది.తెలంగాణలో మళ్లీ కరోనా భయం స్టార్ట్ అయ్యింది. రోజు రోజుకు పాజిటివ్ కేసులు పెరిగిపోతున్నాయి. మహబూబాబాద్ జిల్లా తొర్రూరులోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కరోనా కలకలం రేపింది. పాఠశాలలో మొత్తం 9మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. అయితే ఇలాంటి నేపథ్యంలో తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా నుంచి బూస్టర్ డోస్ ఇవ్వనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందు కోసం 5 లక్షల డోసులను సిద్ధం చేసినట్టు వివరిం చారు.పెరుగుతున్న కేసుల నేపథ్యంలో అప్ర మత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస ్తున్నారు. మాస్కులు పెట్టుకోవాలి, చేతులు శానిటైజ్ చేసుకోవాలని సూచిస్తున్నారు. భయపడాల్సిన పనిలేదు కానీ.. జాగ్రత్తలు మాత్రం తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యం గా బడుల్లో భయం నెలకుంది. అక్కడ క్కడా పాజిటివ్ కేసులు వెలుగు చూస్తున్నాయి. ఫైనల్ ఎగ్జామ్స్ జరుగుతున్న సమయంలో విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రజంట్ కరోనా టెన్షన్ పెడుతుంది. లక్షణాలు ఉంటే వారిని స్కూళ్లకు పంపవద్దని తల్లిదండ్రులకు.. వైద్య, విద్యా శాఖల అధికారులు సూచిస్తున్నారు.

# మండే సూరీడు - రెండు రోజులు ఆరెంజ్ అలెర్ట్

**విజయవాడ :**

ఎండలు మండిపోతున్నాయి. ముఖ్యంగా మధ్యాహ్నం వేళలో ఇంట్లో నుండి బయట కాలు పెట్టాలంటే జనం జంకుతున్నారు. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడుతున్నారు. రాష్ట్రంలో గురు, శుక్ర వారాల్లో వడగాల్పులు తీవ్రంగా ఇబ్బంది పెడతాయని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఏపీలో ఎండలు విపరీతం అయ్యాయి. నేడు వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 2 డిగ్రీల మేర అధికంగా నమోదయ్యే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వడగాలులు కూడా ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది. ఉత్తర కోస్తాంధ్ర, రాయలసీమ, దక్షిణ కోస్తాల్లో కూడా ఇదే రకమైన వాతావరణం ఉంటుందని వెదర్ బులెటిన్ లో తెలిపారు.“ఏపీలో 21, 22 తేదీల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఉరుములు, మెరుపులు కొన్ని చోట్ల వర్షాలు, గాలులు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో వర్షాలు కురుస్తాయని తెలిపారు. వాడగాడ్పులు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, శ్రీ అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, క్రిష్ణా, పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో కాస్త ఎక్కువగా వడగాడ్పులు ఉంటాయని అంచనా వేశారు.“కర్నూలు నగరం పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 45.6 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఇది ఇలా ఉండగా మొత్తం ఆంధ్ర రాష్ట్రంలో వేడి అనేది 40 డిగ్రీలను దాటుతోంది. తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, ఎన్.టీ.ఆర్., ఏలూరు, కడప?, అన్నమయ్య?, అనంతపురం, నంధ్యాల?, కాకినాడ?, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మాత్రం ఉష్ణోగ్రతలు 42-44 డిగ్రీలను తాకుతోంది. ఏప్రిల్ నెలలో ఇలా ఉండగా మే నెలలో మాత్రం వేడి ఇకా ఎక్కువగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎల్.నినో పసిఫిక్ లో ఏర్పడుతోంది కాబట్టి భారత భూభాగంలో ఉన్న తేమను లాగుతోంది. దీని వలన ఎండలు తీవ్రంగా మారుతున్నాయి. విశాఖ నగరంలో 40.7 డిగ్రీలు నమోదవుతోంది. అలాగే విజయవాడలో 43 డిగ్రీలు నమోదవుతోందిరాష్ట్రంలో 125 మండలాల్లో వడగాల్పులు తీవ్రంగా ఇబ్బంది పెడతాయని హెచ్చరించింది. శుక్రవారం 40 మండలాల్లో వడగాల్పులకు ప్రజలు తారెత్తిపోతారని హెచ్చరికలు జారీ చేసింది. ఒకవైపు తీవ్ర ఉష్ణోగ్రతలు, మరోవైపు వడగాల్పుల కారణంగా ఇంటి నుండి బయటకు రావొద్దంటూ అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసరం అయితే తప్పా పగటి పూట బయటకు రావొద్దని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు వడగాల్పుల హెచ్చరిక మెసేజీలు పంపిస్తున్నారు. ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొంది. మన్యం జిల్లా కొమరాడ, పార్వతీపురం కాకినాడ జిల్లా కోటనందూరు మండలంలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అల్లూరి జిల్లాలోని 7 మండలాల్లో గురువారం తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అనకాపల్లిలో 15, తూర్పు గోదావరిలో 4, ఏలూరులో 2, గుంటూరులోని 11 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని అధికారులు తెలిపారు. కాకినాడలోని 10 మండలాల్లో, కృష్ణాలో 4, ఎన్టీఆర్ జిల్లాలో 12, పల్నాడులో 5 మండలంలో తీవ్ర వడగాల్పులు వీస్తాయని అధికారులు హెచ్చరించారు. పార్వతీపురంమన్యంలో 11, శ్రీకాకుళంలో 13, విశాఖపట్నంలో 2, విజయనగరంలో 23, వైఎస్ఆర్ జిల్లాలో 6 మండలాల్లో వడగాల్పులు ప్రభావం చూపే అవకాశం ఉందని వెల్లడించారు. బుధవారం అనకాపల్లి 8, విజయనగరంలో ఒక మండలంలో తీవ్ర వడగాల్పులు ఇబ్బంది పెట్టాయి. మరో 93 మండలాల్లో వడగాల్పులు నమోదయ్యాయని విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు.నిర్మల్, జగిత్యాల జిల్లాల్లో గరిష్ఠంగా 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 11 జిల్లాల్లో 44 డిగ్రీలపైన నమోదయ్యాయి. గ్రామాల్లో ప్రజలు బయటికి రావాలంటే భయపడ్డారు. ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకు కొంత ఉపశమనం లభించవచ్చని, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలలోపే నమోదుకు అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భుపాలపల్లి, ములుగు, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో ఈదురుగాలులు (30 నుంచి 40 కిలో మీటర్ల వేగం) కూడిన వర్షం అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# కేజీపీఎల్ రైల్వే లైనుకు మోక్షం

**కాకినాడ :**

దాదాపు పదేళ్లపాటు పడకేసిన కాకినాడ ఎస్ఈజడ్‌లో పరిశ్రమలకు మౌలిక సదుపాయాల కల్పన పనులు ఇప్పుడు ఊపందు కున్నాయి. కాకినాడ తీరంలో తొండంగి వద్ద నిర్మాణంలో ఉన్న కాకినాడ గేట్‌వే పోర్టు లిమిటెడ్ (కేజీపీఎల్)ను మెయిన్ రైల్వేలైన్‌తో అనుసందానించే ప్రక్రియ ఎట్టకేలకు పట్టాలెక్కుతోంది. ఇందుకోసం కేజీపీఎల్ నుంచి అన్నవరం వరకు 15 కిలోమీటర్లు మేర ప్రత్యేక రైల్వేలైన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నారు. ఇటీవలే దక్షిణ మధ్య రైల్వే కూడా ఇందుకు పచ్చజెండా ఊపింది. ప్రత్యేక రైల్వేలైన్‌తో పాటు దశాబ్దాల కాలంగా సత్యదేవుని భక్తుల కలగా మిగిలిన అన్నవరం రైల్వేస్టేషన్ ఆధునీకరణను కూడా చేపడుతున్నారు. ఇందుకోసం సుమారు రూ.300 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తం రైల్వే పనులను కేజీపీఎల్ సొంతంగా చేపడుతోంది.నిజానికి.. చంద్రబాబు హయాంలో మౌలిక సదుపాయాల కల్పనను అటకెక్కించేశారు. కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం వైఎస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలిలో బహుళ జాతి కంపెనీలు, ఉగుమతి దిగుమతి ఆధా□రిత పరిశ్రమలు క్యూ కదుతున్నాయి. ఇలా వస్తున్న పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో పద్ధతిలో అన్ని అనుమతులు ఇస్తోంది. మరోవైపు.. కేజీపీఎల్‌కు ప్రత్యేక రైల్వేలైన్ కోసం 90 ఎకరాల భూసేకరణకు రైతులతో చ□ర్చ□లు జరుపుతోంది. ఇందులో భాగంగా.. విజయవాడ విశాఖప□ట్నం మధ్య అన్నవరం రైల్వేస్టేషన్ నుండి కేజీపీఎల్ వరకు 15 కిలోమీటర్ల మేర సరుకు రవాణా కోసం ప్రత్యేక రైల్వేట్రాక్ నిర్మించనున్నారు. ఇక ప్రాజెక్టులో భాగంగా అన్నవరం రైల్వేస్టేషన్, ప్లాట్‌ఫారమ్ లతో పాటు అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సిగ్నలింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటుచేయనున్నారు.ఇందుకు దక్షిణ మధ్య రైల్వే నుంచి ఇప్పటికే అన్ని రకాల అనుమతులు వచ్చాయి వచ్చేనెలలో పనులు మొదలు కా□నున్నాయి. ఈ రైల్వే ప్రాజెక్టు నిర్మాణంతో కాకినాడ గేట్‌వే పోర్టుకు ప్రతిరోజు 16వేల టన్నుల సామర్థ్యం కలిగిన బొగ్గు, ఎరువులతో పాటు కంటైనర్‌లలో ఆయి□ల్, ఎల్ఎన్‌జీ రవాణా కానుంది. తొలిదశలో నాలు□గు గూడ్స్ రైళ్లను నిర్వహించేలా కార్యాచరణ రూపొందించారు. ఈ రైల్వేలైన్ కేఎస్ఈజెడ్‌లో ఏర్పాటవుతున్న కేజీపీఎల్, బల్?కడ్రగ్ పార్కు, అరబిందో పెన్సిలిన్ జీ, దివీస్ తదితర పరిశ్రమలకు ఎంతో ఉపయోగపడుతుంది. వీటిపై కేఎస్ఈజెడ్ ప్రాజెక్టు హెడ్ గరుడ సీతా రామయ్య స్పందిస్తూ.. రైల్వేస్టేషన్, రైల్వేట్రాక్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. దక్షిణ మధ్య రైల్వే నుంచి అనుమతులు కూడా లభించాయన్నారు.

# మే 15 తర్వాత స్మృతి వనంలోకి అనుమతి

**హైదరాబాద్ :**

హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్మృతివనాన్ని నెల రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. అంబేద్కర్ విగ్రహాన్ని 125 అడుగుల ఎత్తులో నిర్మించిగా?. ఆ విగ్రహం కింద ఉన్న పీఠం 50 అడుగుల ఎత్తులో ఉంది. పీఠం లోపలి భాగంలో 30 అడుగుల హాలును ఏర్పాటు చేశారు. ఇందులోని థియేటర్‌ను ఒకేసారి వందమంది కూర్చోడానికి వీలుగా రూపొందించారు. అయితే ఇక్కడ ప్రతిరోజూ ఆయన జీవితచరిత్రపై చలన చిత్రాన్ని కూడా ప్రదర్శించనున్నారు. వాటికి సంబంధిత వివరాలను బీబీసీ టీవీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ తదితర అనేక సంస్థల నుంచి సేకరించనున్నట్లు అధికారులు తెలిపారు.అలాగే మరో హాలులో ఆయన చిన్ననాటి నుంచి కీలక బాధ్యతల్లో ఉన్నప్పటి వరకు ఉన్న అరుదైన ఫొటోల ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు. పీఠం కింది భాగంలో హాలు నిర్మాణ పనులను మరో 20 రోజుల్లో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ అండ్ బీ అధికారి పేర్కొన్నారు. దాదాపు 11 ఎకరాల విస్తీర్ణంలో ఈ స్మృతివనాన్ని నిర్మించారు. అయితే ఇందులో మూడెకరాలను పార్కింగ్ కోసం కేటాయించారు. మిగిలిన భాగంలో ఇంకా ల్యాండ్ స్కేపింగ్ పనులు చేయాల్సి ఉంది. వచ్చేనెల మధ్య నుంచి లేదా ఆ నెలాఖరు నుంచి ఈ కేంద్రంలోకి అధికారికంగా పర్యాటకులను అనుమతించాలని భావిస్తున్నారు . అయితే దీనికి టికెట్ పెట్టాలా లేక ఉచితంగానే అనుమతించాలా అన్న విషయంలో నిర్ణయంపై చర్చలు జరుగుతున్నాయి.

# అక్రమంగా తరలిస్తున్న బాలల గుర్తింపు

**కాజీపేట**




బాలలను వివిధ పరిశ్రమలలో పని చేయించడానికి తరలిస్తున్న బాలలను గుర్తించి బాలల సంరక్షణ కేంద్రంకు తరలించినట్లు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ అనిల్ చందర్రావు తెలిపారు.ఇటీవల రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కాజీపేట వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం కాజీపేట మీదుగా హైదరాబాద్ న్యూఢిల్లీ వెళ్లే ట్రైన్లలో అక్రమంగా తరలించే బాలలను గుర్తించాలని, వివిధ శాఖలు స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో సమావేశం ఏర్పాటు చేసుకొని సమావేశ నిర్ణయాల ప్రకారం బుధవారం రోజున దర్భంగా నుండి సికింద్రాబాద్ వెళుతున్న ఎక్స్ప్రెస్ లో 34 మంది బాల కార్మికులను గుర్తించినట్లు తెలియజేశారు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం సంజీవ రావు ఆధ్వర్యంలో రైల్వే పోలీస్ ఇన్స్పెక్టర్ ఎం రామ్మూర్తి , ఆర్పీఎఫ్ బృందం బచ్పన్ బచావో ఆందోళన్, మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ 1098 బృందంగా ఏర్పడి కాజీపేట నుండి బల్లర్ష వరకు వివిధ ట్రైన్ లలో స్పెషల్ డ్రైవ్ చేయగా 34 మంది బాలలను వివిధ పరిశ్రమలలో పని చేయించడానికి తీసుకు వెళుతున్నట్లుగా గుర్తించిన బృందం కాజీపేట రైల్వే స్టేషన్లో సదరు పిల్లలను నిలిపివేసి వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఆదేశాల మేరకు స్థానిక బాలల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎం సంజీవరావు తెలియజేశారు సంబంధిత పిల్లల వివరాలను కనుక్కొని సదరు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకొనుటకు వారి నుండి వివరాలు సేకరించి వారి స్వగ్రామంలో ఉన్న వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి అప్పగించనున్నట్లు అప్పటివరకు తాత్కాలిక వసతి నిమిత్తం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ఆదేశాల మేరకు పిల్లలందరినీ స్థానిక బాలల సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు తెలియజేశారు వీరి పూర్తి వివరాలు కనుకొని తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు ఇన్స్పెక్టర్ సంజీవరావు తెలియజేశారు, కాగా పిల్లలందరూ 18 సంవత్సరాల లోపు వారేనని అన్నారు, ఈ స్పెషల్ డ్రైవ్ లో బచ్పన్ బచావో ఆందోళన్ స్ట్రీట్ కోఆర్డినేటర్ అందే వెంకటేశ్వర్లు, ఏపీవో నరేష్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం మెరుగు శ్రీనివాసులు జి సునీత, చైల్డ్ లైన్ బి జ్ఞానేశ్వరి, రమేష్ , ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ శ్రావణి, జి ఆర్ పి ఎస్ ఐ పరశురాము, మరియు సిబ్బంది పాల్గొన్నారు,

# స్కూలు మూసివేయవద్దని విద్యార్థుల అందోళన

**నెల్లూరు**

జగన్ మామయ్యా మా స్కూల్ మాకు కావాలి, మీ జీవోలు మాకు వద్దు అం టూ నెల్లూరు సెయింట్ జోసెఫ్ స్కూ లు విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళ న వ్యక్తం చేశారు. సెయింట్ జోసెఫ్ స్కూలును వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి మూసివేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సెయింట్ జోసెఫ్ స్కూలు మూసి వేయొద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక విద్యార్థుల ఆందోళనకు జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గునుకుల కిషోర్ మద్దతు తెలుపుతూ నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ సెయింట్ జోసఫ్స్ ఎయి డెడ్ స్కూల్ వచ్చే విద్యాసంవత్స రం మూసివేస్తున్న ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ఆయన మండిపడ్డారు. వచ్చే ఏడాది మూసివేస్తారనీ, విద్యార్థు లు వేరే స్కూల్ చూసు కోవాల్సిందిగా నిర్వాహకులు తెలపడం బాధాకరమ న్నారు. ప్రభుత్వం చర్యతో 150 మంది విద్యార్థులు చదువుకు దూరమవుతా రని ఆవేదన వ్యక్తం చేశారు.పేద విద్యా ర్థులకు ఉచిత విద్యను అందించిన స్కూల్ను మూసి వేయడం సరికాద న్నారు. స్కూల్ మూసివేతపై స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ వేడుక చూస్తున్నట్లు చూస్తున్నారని కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పోలంలోకి దూసుకుపోయిన బస్సు

**కడప**



కడపజిల్లా దువ్వూరు మండలం గుడిపాడు వద్ద కడప కర్నూల్ జాతీయ రహదారిపై జగన్ ప్రవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి పొలంలోకి దూసుకుపోయింది. ఘటనలో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఒకరికి కాలు విరిగింది. దాదాపు 15 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. హైదరాబాదు నుండి తిరుపతికి వెళుతుండగా మార్గమధ్యంలో ఘటన జరిగింది. బస్సు డోర్లు ఓపెన్ కాకపోవడంతో ప్రయాణికులు బస్సులోనే ఉండిపోవాల్సి వచ్చింది. గుడిపాడు గ్రామ ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని బస్సులోని ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసారు. గాయాలపాలైన వారిని స్థానిక108 లో పొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## దీక్షకు మళ్లీ అడ్డంకి...

**నల్గొండ :**

కాంగ్రెస్‌లో అంతే. అందరూ సీతయ్యలే.! నిరుద్యోగ నిరసన దీక్ష విషయంలో ఇది మరోసారి క్లియర్‌గా బయటపడింది. నేతల మధ్య విభేదాలతో ఏకంగా కార్యక్రమాన్నే వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈనెల 21న నల్గొండలో నిరసన దీక్ష, ఆ తర్వాత బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించాలని ప్లాన్ చేసింది పీసీసీ. గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టిమరీ తేదీ ప్రకటించారు రేవంత్‌రెడ్డి. అయితే ఈ కార్యక్రమం గురించి తనకు ఎలాంటి అధికారిక సమాచారమూ లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.అటు మరో సీనియర్ లీడర్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా దీక్షకు హాజరుకావడం లేదని ప్రకటించారు. పార్టీ బలహీనంగా ఆదిలాబాద్, కరీంనగర్ లాంటి జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తే బాగుండేదని అన్నారు. అభివృద్ధి అంశాలపై కేంద్రంతో చర్చించేందుకు ఢిల్లీ రావడం వల్ల? దీక్షకు రాలేనంటూ తేల్చేశారు.నల్గొండ జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్లు అసంతృప్తిగా ఉన్న విషయం హైకమాండ్ దృష్టికి కూడా వెళ్లింది. ముందుగానే నిర్ణయించుకున్న కార్యక్రమాలు ఉన్నాయని .. అందుకే నిరుద్యోగ దీక్ష తేదీని మార్చాలంటూ ఇన్‌ఛార్జ్ మాణిక్‌రావు థాక్రేకు విజ్ఞప్తి చేశారు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఆ తర్వాత థాక్రే సీన్‌లోకి దిగినట్లు తెలుస్తోంది. జిల్లాకు చెందిన సీనియర్ లీడర్లను కాదని.. దీక్ష నిర్వహించడం ఏమాత్రం మంచిది కాదని భావించినట్లు తెలుస్తోంది..! ఆ వెంటనే దీక్షను వాయిదా వేస్తున్నట్లు పీసీసీ నుంచి ప్రకటన వచ్చింది. అందరితో చర్చించిన తర్వాత మరో తేదీని వెల్లడిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## తహసీల్దార్ గుండెపోటుతో మృతి

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం తహసీల్దార్ గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం సాయంత్రం కేసముద్రం మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో ఎమ్మార్వో ఫరీదుద్దీన్ పాల్గొన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొని ఇంటికి వెళ్లిన కొద్దిసేపటికే తహశీల్దార్ ఫరీదుద్దీన్ కు గుండె పోటు వచ్చింది. అయనను వెంటనే మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అయన మృతి చెందారు. విషయం తెలియగానే ఎమ్మెల్యే శంకర్ నాయక్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిపంచారు.

## చందనోత్సవం ఏర్పాట్లును పరిశీలన

**విశాఖపట్నం**

విశాఖ సింహాచలం క్షేత్రంలో నిర్వహించను న్న శ్రీ వరాహ లక్ష్మీన రసింహస్వామి వారి నిజరూప దర్శనం చందనోత్సవం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతు న్నాయిఆలయ ఈవో త్రినాధ రావు స్వీయ పర్యవేక్షణ లో క్యూలైన్లు భక్తులకు చేపడుతున్న ఏర్పాట్లను ఆయ న పరిశీలించారు.ఏసిపి అన్నేపు నరసింహమూర్తితో భక్తుల భద్రత ఏర్పాట్లు రద్దీ ఉండే కేంద్రాలపై చర్చిం చారు.స్వామివారి దర్శనం ఏ విధంగా భక్తులకు లభిస్తుందో ప్రత్యక్షంగా గమ నించారు.కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## కంటివెలుగు లో కక్కుర్తి

**మిర్యాలగూడ**

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో కంటి వెలుగులో కక్కుర్తి బయటపడింది. సిబ్బంది భోజనాల కోసం ఒక్కో టీంకు 1500 ప్రభుత్వం అందిస్తోంది. అయినప్పటికీ గ్రామాలలో ప్రజాప్రతినిధులు భోజనాలు సమకూరుస్తున్న వైనం బయటపడింది. ప్రభుత్వం నుంచి వస్తున్న డబ్బులు డిప్యూటీ డిఎంహెచ్ఓ కాజేస్తున్నారని వైద్యుడు సెల్ఫీ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

## రెండవరోజు టవరెక్కి నిరసన

**సంగారెడ్డి**

జోగిపేటలో బుధవారం రాత్రి సెల్ టవర్ పైకి ఎక్కిన రాజశేఖర్ అనే యువకుడు మళ్ళీ ఈ రోజు ఉదయం సెల్ టవర్ ఎక్కి హల్చల్ చేసాడు. తమ కుటుంబాన్ని రాజకీయ నాయకులు ఇబ్బంది పెడుతున్నారంటూ ఆరోపించాడు. డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదంటూ సెల్ టవర్ ఎక్కి చనిపోతానని బెదిరించాడు. నిన్న రాత్రి స్థానికులు నచ్చజెప్పడంతో సెల్ టవర్ దిగిన యువకుడు, మళ్లీ ఈరోజు సెల్ టవర్ ఎక్కాడు. స్థానికులు నచ్చజెప్పారు.

# ఎడారిని తలపిస్తోన్న గోదావరి

**రాజమండ్రి :**



జీవనది అడుగంటింది. ధవళేశ్వరం బ్యారేజ్ దిగువన చుక్కనీరు లేక ఎడారిని తలపిస్తోంది. ధవళేశ్వరం దిగువన ఉన్న గౌతమి, వృద్ధ గౌతమి, వశిష్ట, వైనతేయ గోదావరి పాయల్లో ఎన్నడూ లేని విధంగా నీరు లేక గోదారమ్మ వెలవెలబోతోంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో వ్యవసాయ రంగానికి ధవళేశ్వరం ద్వారానే సాగు నీరు అందుతుండగా ముఖ్యంగా గోదావరిలో నీటి నిల్వల స్థాయి పడిపోవడంతో నీటిఎద్దడి పరిస్థితి తలెత్తుతోంది. తూర్పు, పశ్చిమ మధ్య డెల్టా పరిధిలో రబీ కాలానికి ప్రతీ ఏటా 10.16 లక్షల ఎకరాల ఆయకట్టుకు 94 టీఎంసీల సాగు, తాగు నీరు అందిస్తున్నారు. డిసెంబర్ నుంచి ఏప్రిల్ 15 వరకు కాలువలు కట్టే వరకు ఈనీరు అందిస్తుండగా చాలా ప్రాంతాల్లో రబీ పంట చేతికందిన పరిస్థితి లేదు. ఆలస్యంగా నాట్లు వేయడం, ఇతరత్రా కారణాలతో శివారు ప్రాంత రైతులు అవస్థలు పడుతున్నారు.ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ దగ్గర స్టోర్ చేసేది 3 టీఎంసీలు మాత్రమే కాగా ప్రస్తుతం 1.91 టీఎంసీ నిల్వ ఉంది. ఇక్కడి అసవరాల కోసం సీలేరు నుంచి 3000 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా.. లోగడతో పోల్చుకుంటే సగం పడిపోయింది. సీలేరు జలాలు, సహజ ప్రవాహాలు తగ్గితే తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టాకు ఇంకా ఇవ్వాల్సిన జలాలు ప్రశ్నార్థకమే కాగా రబీ కాల వ్యవధి ఏప్రిల్ 15తో ముగిసిందని, ఇంకా సాగు, తాగునీటి అవసరాల కోసం పొడిగించడం జరిగిందని, మరో వారం రోజుల్లో కాలువలు కట్టే ప్రకటన కూడా వెలువడవచ్చని అధికారులు చెబుతున్నారు .ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ దిగువన కెనాల్స్ నుంచి సాగు, తాగు నీటి అవసరాలకు సరిపడా నీటిని విడుదల చేస్తున్నామని ధవళేశ్వరం జల వనరుల శాఖ ఈఈ కాశీ విశ్వేశ్వర రావు తెలిపారు. ఈస్ట్ డెల్టాకు 1400 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 450, వెస్ట్ డెల్టాకు 3000 క్యూసెక్కులు మొత్తం కలిపి 4850 క్యూసెక్కులు నీటిని రోజూ విడుదల చేస్తున్నట్లు వెల్లడించారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టాలో శివారు ప్రాంతాల్లో సాగు నీటి ఎద్దడి తీవ్రంగా ఎదుర్కొంటున్నారు అన్నదాతలు. రబీ పంట కోతలు ఇప్పుడే ప్రారంభం అయ్యాయి. ఆలస్యంగా నాట్లు వేసిన చాలా ప్రాంతాల్లో ఈనిక దశ నుంచి కోత దశకు చేరుకున్నాయి. అయితే ఈ సమయంలోనే సాగునీరు అత్యంత అవసరం కాగా చాలా కొన్ని ప్రాంతాల్లో సాగునీరు లేక పంటలు నాశనం అవుతున్నాయని రైతులు గొగ్గోలు పెడుతున్నారు. సాగునీరు వృథా పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంట ఎన్నప్పటికీ శివారు ప్రాంతాల్లోని కాలువల్లో అసలు ప్రవాహమే లేకపోతే ఇంకేం చేసేదని రైతులు పెదవి విరుస్తున్నారు. ఇటీవలే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో అధికారుల తీరుకు నిరసనగా బీడువారిన చేలల్లో బైక్‌లు నడిపి తమ నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా పరిధిలోకి వచ్చే తాళ్లరేవు ప్రాంతాల్లో సాగునీటి ఎద్దడి తీవ్రంగా కనిపిస్తోంది. అటు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు చాలా ప్రాంతాల్లో అడుగంటి బోరు నీటిని ఆశ్రయిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

# కేసీఆర్ సభకు నో పర్మిషన్

**ముంబై :**

జాతీయ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పేలా పక్కాగా పావులు కదుపుతున్నారు. ప్రాంతీయ పార్టీల నేతలతో పాటు.. రైతు సంఘాల నేతలతో చర్చలు కూడా జరుపుతున్నారు. అంతేకాదు బీఆర్ఎస్ విస్తరణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రంగా ఉన్న మహారాష్ట్రపై తెగ ఫోకస్ చేస్తున్నారు గులాబీ బాస్ కేసీఆర్. ఇప్పటికే రెండు భారీ బహిరంగ సభలను నిర్వహించగా? మరో భారీ సభను నిర్వహించేందుకు ముహుర్తం ఖరారు చేశారు. ఆ దిశగా ఏర్పాట్లు కూడా చేసే పనిలో ఉన్నారు నేతలు. ఇదిలా ఉంటే... మహారాష్ట్ర పోలీసులు షాక్ ఇచ్చారు. ఏప్రిల్ 24వ తేదీన అంఖాస్ మైదానంలో తలపెట్టిన బహిరంగ సభకు పోలీసులు అనుమతి నిరాకరించారుపలు భద్రతా కారణాల రీత్యా అంఖాస్ మైదానంలో సభకు అనుమతి ఇవ్వలేమని మహారాష్ట్ర పోలీసులు చెప్పారు. అయితే ఔరంగాబాద్ లోని మిలింద్ కాలేజీ దగ్గర్లో సభ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కానీ అంఖాస్ మైదానంలో ఇప్పటికే ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఇలాంటి దశలో పోలీసులు షాక్ ఇవ్వటంపై కేసీఆర్ అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే అదే రోజు ఎలాగైనా సభను నిర్వహించాలని అవసరమైతే మరో ప్రాంతాన్ని ఖరారు చేయాలని నేతలకు సూచించినట్లు సమాచారం. ఔరంగాబాద్ లోనే బిడ్ బైపాస్ రోడ్డు దగ్గరలో ఉన్న జంబిడా మైదానంలో సభను నిర్వహించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. దీనిపై అధికారికంగా రేపోమాపో క్లారిటీ రావొచ్చని గులాబీ వర్గాల మేరకు తెలుస్తోంది.ఇక బీఆర్ఎస్ ఏర్పాటు తర్వాత. మహా రాష్ట్రలో ఇప్పటి వరకు రెండు సభలను నిర్వహించారు. నాందేడ్ జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5న భారీ సభను ఏర్పాటు చేయగా రెండోది మార్చి 26వ తేదీన కంధార్ లోహా తలపెట్టారు. ఈ రెండు సభకు అక్కడి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఈ రెండు సభలకు హాజరైన కేసీఆర్.. అక్కడివారిని ఆకట్టుకునేలా ప్రసంగించారు. ముఖ్యంగా కంధార్ లోహా వేదికగా కీలక ప్రకటన కూడా చేశారు. మహారాష్ట్రలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్తులపై గులాబీ జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా తెలంగాణ మోడల్, రైతుబంధు, రైతుబీమాతో పాటు పలు అంశాలను కేసీఆర్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇక మూడో సభలోనూ కేసీఆర్ కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. ఇటీవల కూడా మహారాష్ట్రకు చెందిన పలువురు భారీగా బీఆర్ఎస్ లో చేరారు. ఇక ఔరంగాబాద్ సభకు కూడా ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో. పోలీసులు అనుమతి ఇవ్వకపోవటం చర్చనీయాంశంగా మారింది.ఇక మహారాష్ట్ర విషయంలో కేసీఆర్ పక్కా ప్లాన్ తోనే అడుగులు వేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తెలంగాణకు సరిహద్దుగా ఉన్న నాందేడ్, ఔరంగాబాద్, బీడ్, ఉస్మానాబాద్, షోలాపూర్ వంటి ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్నారట...! అందులో భాగంగానే ఈ సభలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. చేరికల సంఖ్యను కూడా పెంచే పనిలో పడ్డారు కేసీఆర్. ముఖ్యంగా రైతు నేతలతో చర్చలు జరుపుతున్నారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు కూడా పార్టీలో చేరారు. మొత్తంగా మహారాష్ట్రలో సత్తా చాటాలని భావిస్తున్న గులాబీ బాస్ కేసీఆర్? రాబోయే రోజుల్లో ఏ విధంగా ముందుకెళ్తారనేది ఆసక్తికరంగా మారింది.

# కుటుంబం కుల బహిష్కారం-కుల పెద్దల నిర్ణయం

**విశాఖపట్నం**

గుడి, బడి, నివాసాల మధ్య కల్లు కొట్టు వుండకూడదు అన్న పాపానికి గ్రామ పెద్దలు కుల బహిష్కరణ చేసిన వైనమిది. విషయాన్ని అధికారులతో మొరపెట్టుకున్నా, స్పందన లో జిల్లా కలెక్టరకు ఫిర్యాదు చేసినా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడంలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుల బహిష్కరణతో కష్టసుఖాలకు బంధువులు పిలవడం లేదు. దాంతో మానసికక్షోభను అనుభవిస్తూ ఆ కుటుంబం ఏకాకయింది. పెదగంట్యాడ మండలం స్టీల్ ప్లాంట్ గోడను ఆనుకొని వున్న మురుబాయి గీత కార్మికుల గ్రామంలో ఘటన జరిగింది.

పెదగంట్యాడ మండలం, మురుభాయి గ్రామంలో దొడ్డి దేవరాజ్ ఇంటి ప్రక్కన కల్లు దుఖానం వుండడంతో న షాపు మూసివున్న సమయంలో కల్లు త్రాగేవారు దేవరాజ్ ఇంటితలుపుకొట్టి కల్లు వుందాని అడగడం, మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం తో కల్లు కొట్టు యజమానికి జరుగుతున్న విషయం చెప్పి ఇక్కడ దుఖానం తీసెయ్యాలని చెప్పడంతో సమస్య మొదలయ్యింది. దుఖానం యజమాని వినకపోవడంతో దేవరాజు, కొడుకు వెంకటేష్ గ్రామ సచివాలయంలో ఫిర్యాదుచేసారు. స్పందించిన సచివాలయ సిబ్బంది విచారణ జరిపి కల్లు దుఖానం ఇక్కడ నుంచి తరలించాలని చెప్పినప్పటికి ట్టు నిర్వాహకులు వినిపించుకోలేదు.

మురుభాయి గ్రామంలో 150 కుటుంబాలు వున్నాయి.. అందరూ గీతకార్మికులు కావడం వలన సమస్య వుంటే గ్రామ పెద్దలకు చెప్పాలి, కాని అధికారులకు ఫిర్యాదు చేస్తావా అంటూ పెద్దలు ఆగ్రహించారని దేవరాజు పేర్కొన్నారు. అందుకుగాను గ్రామంలో రచ్చబండ ఏర్పాటు చేసుకుని గ్రామ పెద్దల నిబంధనలు ఉల్లంఘించినందుకు, కళ్ళు కొట్టుపై ఫిర్యాదు చేసినందుకు గ్రామంలో దేవరాజు కుటుంబంపై కుల బహిష్కరణ చేస్తున్నట్టు దండోరా వేయించారని బాధితులు ఆవేదన వ్యక్తంచేసారు. ఇకనుంచి దొడ్డి దేవరాజు కుటుంబంతో మురుభాయి గ్రామంలో ఎవరూ మాటాడకూడదు. కష్టసుఖాలకు పిలవకూడదు. వెళ్ళకూడదు. ఒక వేళ పంచాయితీ పెద్దల ఆజ్ఞలను ఉల్లంఘిస్తే వారికి వెయ్యిరూపాయి జరిమానా వెయ్యడం జరుగుతుందని ప్రకటించినట్లు తెలిపారు.

మేము చేసిన తప్పు ఎంటని ప్రశ్నించే హక్కు లేకుండా ఏకపక్షంగా పెద్దలు నిర్ణయం తీసుకుని మా కుటుంబానికి ప్రశాంతతలేకుండా చేసారని ఆరొపిస్తున్న కుటుంబం. ఇంటి నుంచి బయటకు కూరగాయలు, నిత్యవసరాలకు, కూలి పనులకు ఎక్కడికి వెళ్ళినా మిమ్మల్ని వెలివేసారంటా ఎందుకు అని అందరూ ప్రశ్నిస్తున్నారని అవేదన వ్యక్తంచేస్తున్నాడు.

## ఖుద్దుస్ నగర్ లో దారుణ హత్య

**విజయవాడ**

విజయవాడ సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ హత్య చోటుచేసుకుంది. ప్రేమ పెళ్లి వ్యవహారంలో పెద్దల పంచాయతీ వికటించిండంతో ఘటన జరిగింది. విజయవాడ చెందిన నవీన్, ఒంగోలుకు చెందిన యువతీ ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో ఖుద్దుస్ నగర్ లో ఇరువురి కుటుంబాలు పంచాయతీ జరుపుకున్నాయి. ఆ సమయంలో మాటా మాట పెరిగి పెళ్ళికొడుకు అన్న జగదీష్ చేతిలో యువతి మేనమామ వరసైన శ్రీనివాస్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. జగదీష్ పాత నేరస్తుడుగా పోలీసులు గుర్తించారు సత్యనారాయణపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్కూల్లో నిషేధిత స్టార్ తాబేళ్లు

**నంద్యాల**

నంద్యాల జిల్లాలో ఓ షాకింగ్ ఘటన వెలుగుచూసింది. గెలివి స్కూల్లో ఏడు నక్షత్ర తాబేలు స్వాధీనం చేసుకున్నారు అధికారులు. పక్కాగా సమాచారం అందడంతో.. ఆకస్మిక సోదాలు నిర్వహించారు ఫారెస్ట్ అధికారులు. విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగుచూశాయి. వాటితో బిజినెస్ చేసేందుకు కాకుండా.. అవి స్కూల్లో ఉంటే మంచి జరుగుతుందన్న సెంటిమెంట్తో వాటిని అక్కడికి తీసుకువచ్చినట్లు అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న తాబేళ్ళను సురక్షితమైన అటవీ ప్రాంతంలో వదిలేశారు. స్కూల్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి.. తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు. నక్షత్ర తాబేళ్లు చాలా అరుదుగా కనిపిస్తాయని అధికారులు తెలిపారు

## అమృత్ పాల్ సింగ్ భార్య అరెస్ట్

**అమృత్‌సర్**

ఖలిస్థాన్ వేర్పాటువాది అమృత్ పాల్ సింగ్ భార్య కిరణ్‌దీప్ కౌర్‌ను పోలీసులు అడ్డుకున్నారు. లండన్‌కు పారిపోవాలని ప్లాన్ చేసిన ఆమెను శ్రీ గురు రామ్ దాస్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఆమెను అడ్డగించారు. ఇవాళ మధ్యాహ్నం ఆమె లండన్‌కు వెళ్లాల్సి ఉంది. ఫ్లైట్ ఎక్కేందుకు అమృత్‌సర్ కి వచ్చిన ఆమెపై నిఘా పెట్టారు పోలీసులు. కొద్ది నెలల క్రితమే అమృత్ పాల్...కిరణ్‌దీప్ కౌర్‌ను పెళ్లి చేసుకున్నాడు. పంజాబ్‌లోని జల్లుపూర్ ఖేడాలో కాపురం పెట్టారు. అప్పటి నుంచి అమృత్ పాల్ సింగ్ ఉద్యమం ఉద్ధృతమైంది. ప్రత్యేక ఖలిస్థాన్ దేశం కోసం నానా రచ్చ సృష్టించాడు. వారిస్ పంజాబ్ దే పేరిట ఓ పార్టీ పెట్టి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాడు. కిరణ్‌దీప్ కౌర్ ఎయిర్‌పోర్ట్‌కు వస్తున్నారని ముందస్తు సమాచారం పోలీసులకు అందింది. ఈ మేరకు ముందే అక్కడ నిఘా పెట్టారు. ఆమె ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఖలిస్థాన్ మద్దతుదారులకు కిరణ్‌దీప్ కౌర్ భారీ మొత్తంలో ఫండ్స్ అందిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. అయితే...ఆమె అరెస్ట్‌పై పంజాబ్ పోలీసులు క్లారిటీ ఇవ్వడం లేదు. కేవలం ఆమెను ప్రశ్నిస్తున్నారని తెలుస్తోంది. ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా ఆమెను ప్రశ్నిస్తున్నట్టు సమాచారం. అమృత్ పాల్ సింగ్‌పై నిఘా వర్గాల రిపోర్ట్‌లో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దుబాయ్‌లో లగ్జరీ లైఫ్ గడిపే వాడని, థాయ్‌లాండ్‌కు తరచూ వెళ్లొచ్చే వాడని వెల్లడైంది. భార్య కిరణ్‌దీప్ కౌర్‌ను హౌజ్ అరెస్ట్ చేశాడని, తీవ్రంగా కొట్టేవాడని నిఘా వర్గాలు తెలిపాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే వీరిద్దరికీ వివాహమైంది. అప్పటి నుంచి ఆమెను వేధిస్తూనే ఉన్నాడని చెప్పాయి. అమృత్‌కు మరో మహిళతో అక్రమ సంబంధం ఉందన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే పంజాబ్ పోలీసులు అమృత్ భార్య కిరణ్‌దీప్ కౌర్‌ను ప్రశ్నించారు. చిజీతీతిబ ఖబీనితీజీఎ ఆవ పార్టీకి ఎక్కడి నుంచి నిధులు వస్తున్నాయో విచారించారు. మార్చి 18న అమృత్ పాల్‌ను అరెస్ట్ చేసేందుకు ఆపరేషన్ మొదలు పెట్టారు. అప్పటి నుంచి పరారీలోనే ఉన్నాడు. ఈ ఇంటిలిజెన్స్ రిపోర్ట్‌లో మరి కొన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో కిరణ్‌దీప్ కౌర్‌ను వివాహం చేసుకున్నాడు అమృత్ పాల్ సింగ్. అప్పటి నుంచి ఆమెను ఇంట్లోనే నిర్బంధించాడు. కిరణ్‌దీప్ పంజాబ్‌లోనే పుట్టినా...ఆమె యూకేలో సెటిల్ అయ్యారు. అమృత్ పాల్ తరచూ థాయ్‌లాండ్‌కు వెళ్లాడు. మరో సంచలన విషయం ఏంటంటే...అక్కడ ప్రాస్టిట్యూషన్ చేసినట్టు అనుమానాలున్నాయి. అంతే కాదు. అక్కడ మరో మహిళతో సంబంధం పెట్టుకున్నట్టూ తెలుస్తోంది.

## గుండెపోటుతో వివాహిత మృతి

**వరంగల్**

వివాహిత జపాన్ నుంచి వచ్చిన వారం రోజులకే గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాద ఘటన మండలంలోని చిన్నముప్పారంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..చిన్నముప్పారం గ్రామానికి చెందిన కదిర రాకేష్, సృజన (32) దంపతులు. వీరు గత కొన్నేళ్లుగా జపాన్‌లో ఉద్యోగం చేసుకుంటూ, అక్కడే స్థిరపడ్డారు కూడా. ఈ క్రమంలో సృజనకు కొన్ని నెలలుగా ఆరోగ్య సమస్యలు తలెత్తడం ప్రారంభయ్యాయి. ఎంతకీ ఆరోగ్యం కుదుట పడకపోవడంతో తెలంగాణలోని బంధువుల ఇంటికి పయనమయ్యారు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం జపాన్ నుంచి వచ్చిన సృజన వరంగల్‌లో తన బంధువుల ద్వారా రోహిణి ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఐతే మంగళవారం ఆకస్మికంగా గుండెపోటు రావడంతో సృజన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతురాలికి 5 ఏళ్ల కూతురు ఉంది. విదేశాల నుంచి వచ్చిన వారం రోజులకే మరణించడంతో స్థానికంగా విషాద చాయలు అలముకున్నాయి. కాగా ఈ మధ్యకాలంలో 8 ఏళ్ల పిల్లల నుంచి వయసుతో సంబంధంలేకుండా అన్ని వయసుల వారు ఆకస్మిక గుండె పోటుతో మృతి చెందుతున్న విషయం తెలిసిందే

ప్రజా తపన
prajathapana.com

# పొట్టి శ్రీరాములు విగ్రహం మిస్సింగ్

**హైదరాబాద్ :**

తెలంగాణ కొత్త సచివాలయానికి ఎదురుగా ఉన్న తెలుగు తల్లి విగ్రహం, పొట్టి శ్రీరాములు విగ్రహాలు కనిపించడం లేదని బీజేపీ జాతీయ కార్యదర్శి సత్యకుమార్ ఆరోపించారు. వాటిని బీఆర్ఎస్ ప్రభుత్వమే కిడ్నాప్ చేసిందని మండిపడ్డారు. నూతన సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న విగ్రహాలు నాలుగు రోజుల క్రితం కిడ్నాప్ కాబడ్డాయి. ఎక్కడున్నాయో తెలియదని.. ఆంధ్రా నాయకులను, చిహ్నాలను అవమానించడమే అలవాటుగా మార్చుకున్న కేసీఆర్ గారు, కేటీఆర్ తెలుగు ప్రజలకు క్షమాపణ చెప్పి, వెంటనే ఆ రెండు విగ్రహాలను పునఃప్రతిష్టింపచేయాలని సోషల్ మీడియాలో డిమాండ్ చేశారు. నాలుగు రోజుల కిందట వరకూ ఉన్న ఆ విగ్రహాలను రాత్రికి రాత్రే అధికారులు తీసేసినట్లుగా తెలుస్తోంది. కొత్త సెక్రటేరియట్ మార్గం కోసం రోడ్లలో మార్పు చేర్పులు చేస్తున్నారు. ఈ సందర్భంగా విగ్రహాలు అడ్డు వస్తాయన్న కారణంగా తొలగించినట్లుగా తెలుస్తోంది. అయితే ఎక్కడ ప్రతిష్టిస్తారన్న దానిపైస్పష్టత లేదు. తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలుగు తల్లి కాదని.. తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ రూపొందించింది. అయితే సెక్రటేరియట్ ప్రాంతంలో తెలుగు తల్లి విగ్రహం ప్రత్యేకంగా ఉంటుంది. అక్కడి ఫ్లైఓవర్‌ను తెలుగు తల్లి ఫ్లైఓవర్ అని పిలుస్తూ ఉంటారు. ఇప్పుడా విగ్రహాన్ని తరలించారని బీజేపీ నేతలు అంటున్నారు. తెలంగాణంలో కొత్తగా నిర్మిస్తున్న సచివాలయాన్ని నెలాఖరులో ప్రారంభించనున్నారు. కొత్త సచివాలయాన్ని గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్టుతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే! భవనంలోకి గాలి, వెలుతురు బాగా వచ్చేలా సహజంగా డిజైన్ చేశారు. ఆవరణలో ఓ ఆలయం, మసీదును కూడా నిర్మిస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం రూ.617 కోట్లు వెచ్చిస్తోంది. ఈ భవన సముదాయానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ప్రభుత్వం ఇప్పటికే ఖరారు చేసింది. కాగా, సచివాలయ ప్రారంభోత్సవంపై నిర్ణయం తీసుకోవడంతో నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కాంట్రాక్టర్ ను ప్రభుత్వం ఆదేశించింది. నిర్మాణ పనుల్లో వేగం పెంచడానికి మూడు షిఫ్టుల్లో పనులు చేస్తున్నట్లు సమాచారం.

# భారీగా పెరిగిన పుస్తకాల ధరలు

**హైదరాబాద్ :**

తెలంగాణలోని విద్యార్థుల తల్లిదండ్రులకు షాకింగ్ న్యూస్. ఈ సారి రాష్ట్ర సిలబస్ గల పాఠ్యపుస్తకాల ధరలు పెరగనున్నాయి. కాగితం మందం పెరగడంతో పాటు పేపర్ ధరలను పెంచడం వల్ల, తల్లిదండ్రులు గత ఏడాదితో పోల్చితే రాబోయే విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాల కోసం కనీసం 30 శాతం నుంచి 35 శాతం ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోంది. అయితే అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో.. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న వారి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. రాష్ట్రంలో దాదాపు 11,000 ప్రైవేట్ పాఠశాలల్లో.. 30 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలలకు 1.22 కోట్లకు పైగా సేల్ కాంపోనెంట్ పాఠ్యపుస్తకాలు అవసరం అవుతాయి. వీటిని మే 1 నుంచి మార్కెట్‌లో అందుబాటులోకి తీసుకురానున్నారు."గత సంవత్సరం రూ. 55 ధర ఉన్న ఒక్కో సేల్ కాంపోనెంట్ పాఠ్యపుస్తకం ధర ఇప్పుడు రూ. 75 ఉంటుంది. పేపర్ ధర పెరగడంతో.. ఈ సంవత్సరం పాఠ్యపుస్తకాల ధర కూడా పెరిగింది" అని పాఠశాల విద్యా శాఖ అధికారి తెలిపారు. 2021లో రూ. 61,000 ఉన్న మెట్రిక్ టన్ను పేపర్.. 2022 నాటికి రూ. 95,000కి పెరగడంతో గత సంవత్సరం, పాఠ్యపుస్తకాల ధరలు దాదాపు 50 శాతం మేర పెరిగాయి. 2021లో పదో తరగతికి సంబంధించిన ఎనిమిది పాఠ్యపుస్తకాల బంచ్ ధర రూ 686గా ఉంది. 2023లో అదే పాఠ్యపుస్తకాల ధర 1,074 రూపాయలకు పెరిగింది. దీన్ని బట్టే రేట్ల పెరుగుదల ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.కాగా 2023-24 విద్యాసంవత్సరానికి ప్రభుత్వ సంస్థల్లోని 28,77,675 మంది విద్యార్థులకు మొత్తం 1,57,48,270 ఉచిత కాంపోనెంట్ పాఠ్యపుస్తకాలు అవసరం. మొత్తం 1,05,38,044 పాఠ్యపుస్తకాలు ఇప్పటికే జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. వాటిని మండలాల్లోని పాఠశాలలకు పంపుతారు.

# డబుల్ డెక్కర్ బస్సులు కు లేని స్పందన

**హైదరాబాద్ :**

టిజన్లను బాగా ఆకర్షిస్తాయనుకున్న డబుల్ డెక్కర్ బస్సులు నగరంలో ఖాళీగా తిరుగుతు న్నాయి. అసలు ఈ బస్సులు ఉన్నాయా? లేదా? ఒకవేళ ఉంటే ఏయే రూట్లలో తిరుగుతు న్నాయ్? వంటి సమాచారం నగర వాసులకు కరువైపోయింది. దీంతో వీటికి ఆదరణ కరువైపోయింది. ట్విన్ సిటీల్లో ఎన్నో ఏళ్ల క్రితమే డబుల్ డెక్కర్ బస్సులు సిటీకి ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. డబుల్?డెక్కర్ బస్సుల్లో కూర్చొని సిటీ అందాలు చూసేందుకు నగర వాసులు అప్పట్లో అమితాసక్తి కనబరి చేవారు. సిటీలో డబుల్‌డెక్కర్ బస్సులను తిరిగి ప్రవేశపెడితే బాగుంటుందని కొందరు నెటిజన్స్‌నుంచి మంత్రి కేటీఆర్‌కు రిక్వెస్ట్‌లు వెళ్లడంతో ఈ బస్సులను మళ్లీ రోడ్డెక్కించాలని ఆర్టీసీ అధికారులకు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై లెక్కలు వేసుకున్న అధికారులు ప్రస్తుత సిటీ రూట్లలో వాటిని తిప్పడం సాధ్యం కాదని, బస్సుల ధర కూడా ఎక్కువని తేల్చారు. దాంతో ఈ బాధ్యత హెచ్ఎండీఏ తీసుకుంది. ఒక్కో డబుల్?డెక్కర్‌ను దాదాపు రూ.2 కోట్లు పెట్టి మొత్తం 6 బస్సులను రూ.12 కోట్లు ఖర్చు చేసి కొనుగోలు చేసింది. ఒక్కో బస్‌మెయిం టెనెన్స్ కోసం నెలకు రూ.5 లక్షలు ఖర్చు చేస్తోంది.ముందుగా రెండు బస్సులను నడిపిన హెచ్ఎండీఏ తర్వాత మరో నాలుగింటిని కొన్నది. నెక్లెస్?రోడ్, ఎన్టీఆర్‌మార్గ్ ఏరియాల్లో గత రెండు నెలల కిందట సర్వీసులను ప్రారంభించింది కూడా. మధ్యాహ్నం 3.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు ప్రతి బస్సును రెండు ట్రిప్పులు తిప్పుతున్నారు. తొలుత టికెట్లు తీసుకోకుండా జాయ్ రైడ్?పేరిట ఫ్రీగానే తిప్పుతున్నప్పటికీ.. ప్రచారం లేకపోవడంలో ఈ విషయం తెలియని జనాలు వాటిని చూసి సంబురపడుతున్నారే తప్ప ఏ ఒక్కరూ ఎక్కడం లేదు. అటు అధికారు ల్లోనూ ఈ బస్సుల రూట్ మ్యాప్, స్టేజీల విషయం లోనూ క్లారిటీ లేదు. ప్రస్తుతానికి ట్రయల్ రన్‌చేస్తున్నామంటూ తప్పించు కుంటున్నారు. దీంతో ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన డబుల్‌డెక్కర్ బస్సులు ఉసూరుమంటూ రోడ్లపై తిరుగుతున్నాయి.

# ఎంసెట్లో ఇంటర్ వేయిటేజి రద్దు

**హైదరాబాద్**

తెలంగాణ ఎంసెట్లో ఇంటర్ వేయిటేజి రద్దు చేసింది ప్రభుత్వం. ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీని.. శాశ్వతంగా రద్దు చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇకపై ఎంసెట్లో వచ్చిన.. మార్కులతోనే ర్యాంకులను ఇవ్వనున్నారు. ఇప్పటివరకు ఎంసెట్ మార్కులకు 75 శాతం, ఇంటర్‌లోని భాషేతర సబ్జెక్టుల మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇచ్చి తుది ర్యాంకును ఇస్తున్నారు. ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఎత్తివేయాలని ఉన్నత విద్యామండలి ప్రతిపాదనతో తెలంగాణ సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది.2023-24 విద్యాసంవత్సరానికి ఎంసెట్‌లో ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఉండదని రాష్ట్ర ఉన్నత విద్యామండలి తాజాగా ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో ఉన్న జీఓ సవరిస్తూ జీఓ 18 ని విడుదల చేసింది విద్యాశాఖ. ఇంటర్ విద్యార్థులు బట్టీపట్టి 900 లకుపైగా మార్కులు పొందుతున్నారు. అదే ఎంసెట్‌లో కనీస మార్కులు కూడా పొందలేకపోతున్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం లేనివారిని ఫిల్టర్ చేయాలనే ఉద్దేశ్యంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జేఈఈ మెయిన్, నీట్ పరీక్షలకు ఇంటర్ మార్కులకు వెయిటేజీ ఎప్పుడో తొలగించిన సంగతి తెలిసిందే.

# కౌశిక్ రెడ్డి పేరు దాదాపు ఖరారు

**కరీంనగర్ :**

కేసీఆర్ ఏం చేసినా దానికో లెక్క ఉంటది! దానికో సమీకరణం ఉంటుంది! తనకు పాలిటిక్స్ అంటే టాస్క్ అంటారు కానీ అది ఆయన దృష్టిలో గేమ్! నిత్యం ఆడే చదరంగం! ఎత్తులు, పైఎత్తులు ఒకపట్టాన ఎవరికీ అర్థంకావు! జనానికి అంతగా తెలియని వ్యక్తిని సడెన్‌గా తెరమీదికి తీసుకొచ్చి అందలమెక్కిస్తారు! అందరికీ సుపరిచతమైన వ్యక్తిని తెరమరుగు చేస్తారు! అదీ కేసీఆర్ మార్క్ రాజకీయం! అలాంటి గేమ్‌కి మరో ఉదాహరణ పాడి కౌశిక్ రెడ్డి! బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మండలిలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి గా నియమించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం ప్రకటించిందిఈటల రాజేందర్‌ను వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా ఓడించాలనే ఎత్తుగడలో భాగంగానే కేసీర్ యాక్షన్ ప్లాన్ రెడీ చేశారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డికి కీలక బాధ్యతలు అప్పగించారు. హుజురాబాద్ నియోజవర్గ ఇంఛార్జ్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు అక్కడ ఇంఛార్జ్‌గా ఉన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ని తప్పించి, పాడి కౌశిక్ రెడ్డికి పగ్గాలు అప్పగించారు.చెప్పాలంటే, ఈటల బర్తరఫ్ ఎపిసోడ్ తర్వాత హుజూరాబాద్ రాజకీయ ముఖచిత్రం వేగంగా మారిపోయింది! రాజేందర్ ఎగ్జిట్ అయిన రెండు నెలల తర్వాత పాడి కౌశిక్ రెడ్డి తెరమీదికి వచ్చారు. గత ఎన్నికల్లో ఈటలకు గట్టి పోటీని ఇచ్చిన కౌశిక్ రెడ్డికి కేసీఆర్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ అయ్యాక కౌశిక్ రెడ్డి తిరుగుబాటు జెండా ఎగరేయడంతో.. ఆ పరిణామాన్ని కేసీఆర్ అడ్వాంటేజ్‌గా తీసుకున్నారు.



2021 మే నెలలో ఈటల బయటకి వెళ్లడం.. జూలైలో కౌశిక్ రెడ్డి పార్టీలోకి రావడం చకచకా జరిగిపోయాయి. వచ్చే ఉప ఎన్నికలో తనకే టికెట్ ఇస్తారని కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో ప్రచారం చేసుకున్నారు. కానీ అప్పటి రాజకీయ పరిణామాలు, ఈటల సానుభూతి పవనాలు, బీసీ ఫ్యాక్టర్? వెరసి కౌశిక్ రెడ్డికి బీ-ఫామ్ రాలేదు. పార్టీలో మొదట్నుంచీ విద్యార్థి నేతగా ఉన్న గెల్లు శ్రీనివాస్ యాదవ్‌కి కేసీఆర్ టికెట్ కన్ఫామ్ చేశారు. ఆ ఉప ఎన్నికలో కేసీఆర్ చతురంగ బలాలు మోహరించినా, తన శక్తియుక్తులన్నీ కేంద్రీకరించినా, ఈటలను సానుభూతి పవనాలు గెలిపించాయి. ఇదిలా వుంటే కౌశిక్ రెడ్డి నారాజ్ కాకుండా ఎమ్మెల్సీ పదవి ఇస్తానని కేసీఆర్ అప్పటికే ప్రామిస్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం గవర్నర్ కోటాలో నామినేట్ చేశారు. కానీ, గవర్నర్ తమిళిసై ఆ ఫైల్‌ని రిజెక్ట్ చేయడంతో, తిరిగి ఎమ్మెల్యే కోటాలో మండలికి ఎన్నిక చేశారు కేసీఆర్. అంతటితో ఆగకుండా ఆయన్ని మండలిలో విప్‌గా నియమించారు. అప్పటి నుంచి కౌశిక్ రెడ్డి దూకుడు పెంచారు. ఈటెల రాజేందర్‌కు ఎప్పటికప్పుడు కౌంటర్లు వేస్తూ వచ్చారు. నిత్యం ప్రెస్ మీట్ పెట్టి రాజేందర్‌పై ఎటాక్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గానికి ఈటల చేసింది ఏంటని చాలాసార్లు సవాల్ విసిరారు. ఈ దూకుడు స్వభావం కేసీఆర్‌కు నచ్చింది! ఈ విషయంలో గెల్లు వీక్ అనే చెప్పాలి!ఈ లెక్కలన్నీ వేసుకున్న కేసీఆర్.. ఇటీవలే హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జుగా ఉన్న గెల్లుని ఆ బాధ్యతల నుంచి తప్పించి టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించారు. ఆ స్థానంలో పాడి కౌశిక్ రెడ్డికి తిరిగి బాధ్యతలు అప్పగించారు. ఈ నిర్ణయం వెనక కేసీఆర్ బలమైన సందేశాన్నే పంపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూరాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగరేయాలనే సంకేతాన్ని పార్టీ శ్రేణులకు పంపించారు. ఈటలను ఢీ కొట్టడం ఒక్క కౌశిక్ రెడ్డి వల్లనే అవుతుందనేది కేసీఆర్ గట్టి నమ్మకం. అందుకే ఆయనకు పార్టీలో ప్రియారిటీ పెంచారు. ఎమ్మెల్సీని చేయడం.. వెనువెంటనే విప్‌గా నియమించడం.. అడ్డంగా ఉన్న గెల్లుని తీసి టూరిజంలో వేయడం.. కౌశిక్ రెడ్డికి యోజవర్గ బాధ్యతలు అప్పగించడం.. ఇదంతా చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి టికెట్‌కు లైన్ క్లియర్ అయినట్టేనే చర్చ పార్టీలో జోరుగా సాగుతోంది. ఈ పరిణామక్రమంలో హుజూరాబాద్ గులాబీ వశమవుతుందా.. లేక కేసీఆర్ వ్యూహం బెడిసికొడుతుందా! ఏం జరగబోతోందో వచ్చే ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే! సచివాలయం ఎదురుగా చేపట్టిన తెలంగాణ అమరవీరుల స్మారకం కూడా చివరిదశకు చేరుకుంది. అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తయి ప్రారంభం కూడా జరిగింది. కొత్త సెక్రటేరియట్ నిర్మాణంలో భాగంగా లోపల ఉన్న ఆలయాలు, ప్రార్థనా స్థలాలను కూడా తొలగించారు. వాటిని మరో చోట నిర్మించి ఇస్తున్నారు. ఆ ప్రకారమే .. రోడ్డు కోసం తొలగించిన విగ్రహాలను మళ్లీ ఎక్కడో చోట పెడతారని భావిస్తున్నారు.

# అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన వైఎస్ షర్మిల

**ఇంద్రవెల్లి**

వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల గురువారం నాడు ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. తరువాత ఆమె మీడియాతో మాట్లాడారు. ఇంద్రవెల్లి గడ్డకు సలాం. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన అమరులకు సలాం. వైఎస్సార్ పాదయాత్రలో ఎన్నో సమస్యలు చూశాడు. పాదయాత్రలో పోడు భూముల సమస్య కళ్ళారా చూశాడు. పోడు భూములకు హక్కులు ఇవ్వకపోతే బ్రతుకే లేదు అని అనుకున్నాడు. సీఎం అయ్యాక వెంటనే కోనేరు రంగారావు కమిటీ వేశాడు. సీఎం గా వైఎస్సార్ 3.30లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చాడు. వైఎస్సార్ బ్రతికి ఉంటే మిగిలిన 4 లక్షల ఎకరాలకు పట్టాలు ఇచ్చేవాడు. వైఎస్సార్ మరణాంతరం అప్పుడున్న కాంగ్రెస్,తర్వాత కేసీఅర్ ఒక్క ఎకరానికి పట్టా ఇవ్వలేదు. వైఎస్సార్ ఇచ్చినట్లు ఏ ఒక్క నాయకుడు పట్టా ఇవ్వలేదు. కేసీఅర్ ఎన్నికల్లో పోడు భూములకు పట్టాలు ఇస్తా అని మాట ఇచ్చాడు. పోడు భూముల సమస్య ఉందని తెలుసు అన్నాడు. 6 నెలల్లో పట్టాలు ఇస్తా అని చెప్పాడు. గెలిచిన వెంటనే నేను నా బలగం వచ్చి కుర్చీ వేసుకొని పట్టాలు ఇస్తా అన్నాడు. 9 ఏళ్లుగా కేసీఅర్ ఒక్క ఎకరాకు పట్టా ఇవ్వలేదు. కేసీఅర్ ఒక చేతకాని ముఖ్యమంత్రి. కేసీఅర్ కి చిత్త శుద్ధి లేదని అన్నారు.
వైఎస్సార్ ఇచ్చిన మాట మీద ప్రతి హామీ



నిలబెట్టుకున్నారు. వైఎస్సార్ బిడ్డ గా మాట ఇస్తున్న. వైఎస్సార్ పోడు భూముల మీద హక్కులు కల్పించినట్లు వైఎస్సార్ బిడ్డ కూడా మాట ఇస్తుంది. అధికారంలో వచ్చిన 4 నెలల్లో 13 లక్షల ఎకరాలకు పట్టాలు ఇస్తా. కేసీఅర్ పోడు పట్టాలు ఇస్తా అని ఆదివాసీలను మోసం చేశాడని అన్నారు.
పట్టాలు అడిగినందుకు జైల్లో పెట్టారు. గత 9 ఏళ్లుగా వేలాది గా కేసులు పెట్టారు. గిరిజనులను కేసీఅర్ వంచనకు గురి చేశాడు. గిరిజన బందు అని మోసం చేశాడు. ఇంద్రవెల్లి ఘటన ఒక జలియన్ వాలా బాగ్ ను తలపించింది. తెలంగాణ వస్తే మంచి రోజులు అని చెప్పాడు. ఇప్పుడు పట్టాలు అడిగితే జైల్లో పెడుతున్నారు. ఫారెస్ట్ భూముల్లో ట్రెంచ్ లు వేస్తున్నారు. కేసీఅర్ గిరిజన ద్రోహి అని అన్నారు. 10శాతం రిజర్వేషన్ అమలు అని చెప్పి పట్టించుకోలేదు. గిరిజన సంక్షేమం అని చెప్పి చేసిన మోసం అంతా ఇంతా కాదు. రాష్ట్ర బడ్జెట్ లో కనీసం ఒక శాతం కూడా నిధులు ఖర్చు చేయడం లేదు. అధికారంలో వచ్చాక ఆదివాసీల అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని మాట ఇస్తున్నామని అన్నారు.

# జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పై కేబినెట్ సబ్ కమిటీ భేటీ

## సమావేశంలో పాల్గొన్న మంత్రులు పెద్దిరెడ్డి, ధర్మాన ప్రసాదరావు, బొత్స ,ముఖ్య సలహాదారు అజేయ్ కల్లాం

**అమరావతి**

అమరావతి సచివాలయంలోని మూడో బ్లాక్ లో గురువారం జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష పథకం అమలుపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు ధర్మాన ప్రసాదరావు, బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు అజేయ్ కల్లాంతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.
సమగ్ర సర్వేపై ఇప్పటి వరకు అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రులు సమీక్షించారు. పథకం అమలుపై మంత్రుల కమిటీకి అధికారులు వివరాలను తెలియచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న భూహక్కు-భూరక్ష పథకంలో తొలి దశలో 2వేల గ్రామాల్లో మే 20వ తేదీలోగా సర్వే పూర్తి చేయాలన్న సీఎం వైయస్ జగన్ ఆదేశాల మేరకు అధికారులు పనిచేయాలని కోరారు. డ్రోన్ సర్వే, మ్యాపింగ్, గ్రౌండ్ ట్రూతింగ్, రికార్డులపై వివాదాలను పరిష్కరించే ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.
మొదటిదశలో భాగంగా 2వేల గ్రామాల్లో భూహక్కు



పత్రాలను పంపిణీ చేసేందుకు చురుగ్గా ఏర్పాటు చేయాలని మంత్రులు ఆదేశించారు. ఇప్పటి వరకు 1,94,571 భూహక్కు పత్రాలను ఇప్పటి వరకు సిద్ధం చేశారని, ఈకెవైసి ద్వారా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు
ష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల్లో సర్వే ప్రక్రియ వేగంగా జరుగుతోందని, దానితో పాటు అర్బన్ ప్రాంతాల్లో కూడా సర్వేను చురుగ్గా నిర్వహించాలని మంత్రులు ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 123 యుఎల్బిల్లో 15 లక్షల ఎకరాలకు సర్వే చేయాల్సి ఉందని అన్నారు.
సమావేశంలో సిసిఎల్ఎ జి.సాయిప్రసాద్, అటవీ దళాల అధిపతి వై.మధుసూధన్ రెడ్డి, పిఆర్‌డఆర్డీ కమిషనర్ సూర్యకుమారి, సర్వే అండ్ సెటిల్ మెంట్ కమిషనర్ సిద్దార్ధ్ జైన్, ఎంఎయుడి కమిషనర్ కోటేశ్వరరావు, డిఎంజి విజి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన సెల్ ఫోన్ అప్పగించిన మున్సిపల్ కార్మికుడు

**కోరుట్ల,**
ఓ మున్సిపల్ కార్మికుడికిదొరికిన సెల్ ఫోన్ ను సెల్ ఫోన్ యజమానికి అప్పగించి నిజాయితీని చాటుకుని పలువురి ప్రశంసలు అందుకున్నాడు... వివరాలకు వెళ్తే మెట్ పల్లి పట్టణ మున్సిపల్ పారిశుధ్య కార్మికుడు మున్సిపల్ లో చెత్త సేకరణ వాహన డ్రైవర్ గా విధులు నిర్వర్తిస్తున్న లంక శ్రీకాంత్ గోల్ హనుమాన్ దేవాలయం ఏరియాలో రోజువారి వీధుల్లో భాగంగా గురువారం ఉదయం విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో ఆరపేటకు చెందిన సన్వాజ్ అనే వ్యక్తి ఆ దారిలో 18 వేల రూపాయల విలువ చేసే సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఆ సెల్ ఫోన్ మున్సిపల్ కార్మికుడు శ్రీకాంత్ కు దొరకగా ఫోన్ పోయిన వ్యక్తి వెతుకుతుండగా గమనించి కౌన్సిలర్ చర్లపల్లి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ సమక్షంలో ఫోన్ పోయిన వ్యక్తికి అందజేశాడు. మున్సిపల్ కార్మికుని నిజాయితీ కి స్థానిక కౌన్సిలర్ తో పాటు కాలనీ వాసులు అతని పై ప్రశంసలు కురిపించారు.

## స్ట్రాంగ్ రూమ్ తాళాలను పగల గొట్టండి

**జగిత్యాల,**

వి.ఆర్.కె.కాలేజీలోని స్ట్రాంగ్ రూమ్ తాళాలు పోయిన నేపథ్యంలో ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్మన్ కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవలే హైకోర్టు ఆదేశాలతో ఎన్నికల కమిషన్ ప్రత్యేక అధికారి జేఎన్టీయూ లో తాళాలు మిస్సింగ్ విషయంలో విచారణ చేపట్టి హైకోర్టుకు నివేదించారు. ఈ క్రమంలో ఈ నెల 23 (ఆదివారం) నాడు ఉదయం 11 గంటలకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టి అందులోని సంబంధిత పత్రాలను హైకోర్టుకు అందజేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ను హైకోర్టు ఆదేశించింది.

## ఘనంగా కొప్పుల జన్మదిన వేడుకలు

**కోరుట్ల,**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన సందర్భంగా గురువారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జన్మదినోత్సవ వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు, సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరు ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో, మరెన్నో ఉన్నంత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు ఉయ్యాల నరసయ్య, కౌన్సిలర్లు మోర్తాడ్ లక్ష్మీనారాయణ, బద్ది సుజాత మురళి, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి యాటం కృష్ణ, బి ఆర్ ఎస్ నాయకులు కల్లూరి దేవయ్య, గడేల రాజు, మాదిగ సంఘాల అధ్యక్షులు చిట్యాల కరుణాకర్, జేరుపోతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినాష్ రెడ్డి మధ్యంతర బెయిల్ పై సుప్రీంకు సునీత

**న్యూఢిల్లీ**
మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎంపి వై ఎస్ అవినాశ్ రెడ్డి మధ్యంతర బెయిల్ కు వ్యతిరేకంగా మృతుడి కుమార్తె డాక్టర్ సునీత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆమె పిటిషన్ ను విచారణకు సుప్రీంకోర్టు స్వీకరించింది. గురువారం నాడు సిజెఐ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందు సునీత పిటీషన్ ను సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూద్రా ప్రస్తావించారు. శుక్రవారం విచారణకు స్వీకరిస్తామని సిజెఐ డివై చంద్రచూడ్ చెప్పారు. వివేకా హత్య కేసులో మధ్యంతర బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును అవినాశ్ రెడ్డి ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ నెల 25వ తేదీ వరకూ అవినాశ్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని హైకోర్టు మధ్యంతర తీర్పు నిచ్చింది. 25వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు తెలంగాణ హైకోర్టు వెల్లడించింది. తెలంగాణ హైకోర్టు నిర్ణయాన్నిసునీత సుప్రీంలో సవాలు చేసారు

## అనంతలో చైన్ స్నాచర్స్ కలకలం

**అనంతపురం**
అనంతపురం నగరంలో చైన్ స్నాచర్లు రెచ్చిపోయారు. 5వ రోడ్డులో ఇంట్లో పాచి పనికి వెళ్లే మారెక్క అనే మహిళ మెడలో నుంచి స్నాచర్లు బంగారు గొలుసు ని లాక్కెళ్లారు. రోజు లాగనే బాధితురాలు మారెక్క 5 రోడ్డులోని శ్రీనివాసులు అనే వ్యక్తి ఇంట్లో పనికి వెళ్ళింది. ఉదయం 8 గంటల సమయంలో ఇంటి ముందు శుభ్రం చేస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ పై అడ్రస్ కోసం వచ్చి ఆమె మెడలోని రెండు తులాల బంగారు గొలుసుని లాక్కెళ్లారని అనంతపురం ట్రై టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. దొంగతనం మొత్తం సీసీ కెమెరాలో రికార్డు అయిందని ఫూటేజ్ ని గుర్తించామని సిఐ అన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లుగా సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు

# మరోసారి కాంగ్రెస్ నేతల మధ్య రచ్చ

**హైదరాబాద్:**
కాంగ్రెస్ నాయకుల మధ్య అంతర్గత గొడవలు మరోసారి రచ్చకెక్కాయి. నేతల మధ్య సమన్వయం లేదని మరోసారి నిరూపితమైంది. రాష్ట్రంలో ఎన్నికలు సమీపి స్తున్న వేళ కలిసి సాగాల్సిన తరుణంలో అంతర్గత కుమ్ములాటలు బయటకు పొక్కాయి. ఒకవైపు ఇతర పార్టీలు ఎన్నికల వ్యూహాలు రచించి ముందుకు సాగుతున్నాయి. ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు, విమర్శలు చేస్తూ ఒకరి తప్పులను ఒకరు ఎత్తిచూపు కుంటుంటే కాంగ్రెస్ నాయకులు మాత్రం వారిలో వారే విమర్శలు చేసుకుం టున్నారు. నిరుద్యోగ నిరసనల పేరుతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది. ఈ తరుణంలోనే నల్గొండ ఎంపీ, మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించిన తీరు చర్చనీయాంశంగా మారింది.బీఆర్ఎస్ కు తామే ప్రత్యామ్నాయమని చెప్పే కాంగ్రెస్ రానున్న ఎన్నికల కోసం కొన్ని రోజులుగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తూ వస్తోంది. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర స్ఫూర్తితో హాథ్ సే జోడో యాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి పలు కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ శ్రేణులను తిరిగి యాక్టివేట్ చేసే పనిలో పడింది కాంగ్రెస్ నాయకత్వం. తాజాగా టీఎస్పీఎస్సీ ప్రశ్నా పత్రాల లీక్ వ్యవహారాన్ని కూడా సమర్థంగా వాడుకుంది. క్వశ్చన్ పేపర్ల లీకులతో నిరుద్యోగుల సమస్యలు మరోసారి ఫోకస్ చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. నిరుద్యోగ నిరసన పేరుతో ఈ నెల 21వ తేదీన నల్గొండ జిల్లాలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిరసన కార్యక్రమం నిర్వహించాని నిర్ణయించింది. నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాట్లు జరగాల్సి ఉండగా.. నిరసన కార్యక్రమంపై తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో చేపట్టాల్సిన నిరసన కార్యక్రమం గురించి తనకేమీ తెలియదని ఉత్తమ్ అన్నారు. స్థానిక పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న తనతో చర్చించకుడానే నిరసన కార్యక్రమ నిర్ణయం తీసుకు న్నారని, అంతే కాకుండా మాజీ పీసీసీ అధ్యక్షుడు, స్థానిక ఎంపీ అయిన తనకు అధికారిక సమాచారం కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో అసంతృప్తితో ఉన్నట్లు తాను ఎవరితోనూ చెప్పలేదని, తనతో చర్చించి నిరసన కార్యక్రమం చేపట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తన పార్టీ తన నియోజకవర్గంలో నిరుద్యోగ నిరసన కార్యక్రమంలో నిర్వహిస్తుందన్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసు కోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చిన్న స్థాయి ఉద్యోగులను అరెస్టు చేస్తూ అసలు వ్యక్తుల జోలికి వెళ్లకుండా సిట్ అధికారులు చేతులు దులుపు కుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. క్వశ్చన్ పేపర్ల లీకేజీ వ్యవహారంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 21వ తేదీన నల్గొండలోని మహాత్మాగాంధీ వర్సిటీలో, 24న ఖమ్మంలో, 26న ఆదిలాబాద్ లో నిరుద్యోగ నిరసన కార్యక్రమాలు చేపడతామని రేవంత్ పిలుపునిచ్చారు. మే 4 లేదా 5 తేదీల్లో హైదరాబాద్ లోని సరూర్ నగర్ గ్రౌండ్ లో నిరుద్యోగుల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరవుతారని వెల్లడించారు.

# యువకుడి హత్య కేసులో నిందితుల అరెస్ట్

**జగిత్యాల**
జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని: ఈనెల 9న రాత్రి మల్యాల మండలం రాజారాం గ్రామంలో జరిగిన యువకుడు గుర్రం వెంకటప్రవీణ్(28) హత్య కేసులో ఇద్దరు నిందితులు శివరాత్రి నరేష్, శివరాత్రి భాగ్యరాజ్ లను అరెస్టు చేసినట్లు జగిత్యాల డీఎస్పీ ప్రకాష్ తెలిపారు. మల్యాల పోలీస్ స్టేషన్లో డీ ఎస్పీ ప్రకాష్ స్థానిక సీఐ, ఎస్ ఐ తో కలిసి హత్య సంబంధించిన వివరాలు వెల్లడించారు.రాజారం గ్రామానికి చెందిన మృతుడు గుర్రం వెంకటప్రవీణ్ కు ఇదే గ్రామానికి చెందిన నిందితులు శివరాత్రి నరేష్, శివరాత్రి భాగ్యరాజ్ అనే అన్నదమ్ములకు గతంలో భూమి తగాదాలు ఉండగా, మరి కొన్ని సందర్భాలలో చిన్న చిన్న గొడవలు జరిగాయి. అయితే ఆ విషయమై పెద్దమనుషులు సమక్షంలో రాజీ కుదుర్చుకున్నప్పటికీ, ఎలాగైనా ప్రవీణ్ ను చంపాలని మనుసులో కక్ష పెంచుకున్నారు నిందితులు. ఈ క్రమంలో ఈ నెల 9 న రాత్రి గ్రామంలో బలగం సినిమా ప్రదర్శన జరిగే సమయంలో హతుడు తన స్నేహితుడుతో కలిసి బైక్ పై నిందితుల ఇంటి ముందు నుంచి స్టాండ్ దింపి రోడ్డుపై వెళ్లడం గమనించి, ఈ రోజు ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో రాత్రి గ్రామ శివారులో తన స్నేహితులతో కలిసి మద్యం సేవిస్తున్న వెంకటప్రవీణ్ వద్దకు వెళ్లి కర్ర, బీరుసీసాలతో తలపై కొట్టడంతో పాటు కిందపడిన హతుని తలపై బండరాయితో మోదడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు డిఎస్పి తెలిపారు.
అయితే మృతుడు స్నేహితులయిన గుర్రం వెంకటేష్, బోదాసు రాజశేఖర్ లు దాడి సమయంలో అడ్డుకున్నప్పటికీ అడ్డు వస్తే చంపుతామంటూ నిందితులు బెదిరించడంతో వారు పారిపోయినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.
, జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు చాకచక్యంగా వ్యవహరించిన సీఐ రమణమూర్తి, ఎస్ ఐ చిరంజీవి, సిబ్బంది అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితులను వారి ఇంటి వద్ద అరెస్టు చేసారు. వారి వద్ద నుంచి హుండాయి కార్, బైక్, రెండు మొబైల్స్, కర్ర స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# ఇబ్బందులు, సమస్యల పరిష్కారానికే పీపుల్స్ మార్చ్

**పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ లో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 35వ రోజుకు చేరుకుంది. గురువారంనాకి అయన 350 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేసారు.
భట్టి మాట్లాడుతూ ఎండలను లెక్కచేయ కుండా స్వాగతం పలికిన కాల్వ శ్రీరాం పూర్ ఆడబిడ్డలకు, గ్రామప్రజలకు పేరుపేరునా ప్రత్యేక నమస్కారాలు. ఈఎండల్లో వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ మీ అందరితో మాట్లాడుతూ ఇబ్బందులు, సమస్యలు తెలుకుని వాటి పరిష్కారం కోసం పోరాటం చేసేందుకే మా ప్రయత్నం. ఎన్నికలు ఉన్నాయనో, లేక కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయమని అడిగేందుకు మేము రావడం లేదు. మేము వచ్చింది.. తెలంగాణ ప్రజల సుభిక్షం కోసం, ఇందిరమ్మ రాజ్యం తెచ్చేందుకు.. సమస్యలు దూరం చేసి ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించేందుకు పాదయాత్ర చేస్తున్నామని అన్నారు.
పీపుల్స్ మార్చ్ పాదయాత్ర.. అనేది అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనాయత్వం ఆలోచన. పాదయాత్ర సాగుతున్న ప్రతి చోటా ప్రజలు తమ ఇబ్బందులు చెప్పుకునేందుకు వస్తున్నారు. ఆదిలాబాద్ బోథ్ నియోజకవర్గం నుంచి మొదలైన పాదయాత్రలో ప్రతి చోటా అనేక సమస్యలు, ఇబ్బందులు మా దృష్టికి వచ్చాయి. పెద్దపల్లి నియోజక వర్గంలోనూ.. ప్రజలు పడుతున్న కష్టాలు, సమస్యలు మా దృష్టికి వచ్చాయని అన్నారు.
తెలంగాణ తెచ్చుకున్నది.. ఇక్కడి ప్రజల కోసమేకానీ.. డబ్బులు పంచి అధికారంలోకి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కోసం కాదు. పెద్దపల్లి నియోజకవర్గంలో 9 ఏళ్లుగా మనోహర్ రెడ్డి ఒక్క అభివృద్ధి పనిచేయలేదు. సహజ వనరులు అమ్ముకుంటూ.. అడ్డుకున్నవారిపై కేసులు పెడుతూ.. ఈ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మనోహర్ రెడ్డి తలవంపులు తెస్తున్నాడు. అతని ఆగడాలు భరించలేని స్థితికి వచ్చాయి. మన రాష్ట్రం, మన నిధులు, మన నియామకాలు.. ఆత్మ గౌరవం కోసం తెచ్చుకుంటే.. టీఆర్ఎస్ పాలనలో అవేవీ మనకు దక్కడం లేదు. ఈ నియోజకవర్గానికి 9 ఏళ్లనుంచి కొత్తగా ఒక్కఎకారనికి చుక్క నీళ్లుకూడా ఇవ్వలేదం టేనే మనం ఎంత మోసపో యామో అర్థమవతోందని అన్నారు.
ప్రతి నియోజకవర్గానికి అదనంగా లక్ష ఎకరాలకు సాగునీళ్లిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. కానీ వాస్తవంగా ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదు. ఇక్కడ పారుతున్న నీళ్లన్నీ.. శ్రీరాం సాగర్ నుంచి వచ్చినవే. ఈ దుర్మార్గుల పాలన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో చివరి భూములకు సైతం నీళ్లిచ్చిన ఘనత కాంగ్రెస్ దే. కొండనాలుక్కి మందేస్తే ఉన్నా నాలుక ఊడినట్లుగా టీఆర్ఎస్ పాలన ఉంది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక.. కొత్తగా నీళ్లు రాలేదు.. వచ్చే నీళ్లుకూడా రాకుండాపోయాయి. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ కట్టిన బావులు, చెక్ డ్యాములు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. మనోహర్ రెడ్డి.. నువ్వు కట్టిన 5 చెక్ డ్యాములు ఎండాకాలంలో కడితే.. వానాకాలంలో కొట్టుకుపోయాయి. ఇవి ఎవరికోసం కట్టినట్లు.. ఎందు కోసం కట్టినట్లో ప్రజలకు చెప్పాలి. ఈ డబ్బంతా ఎక్కడికి పోయిందో కూడా ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజల సొమ్ము దోపిడీ.. మట్టి దోపిడీ.. ఇసుక దోపిడి.. ఆఖరికి విద్యా దొంగలా కూడా మనోహర్ రెడ్డి తయారయ్యాడు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడేలా చేస్తూ.. తన సొంత విద్యాసంస్థలను పెంచుకుంటున్నాడు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇల్లు కట్టుకోవడనాకి రూ. 5 లక్షలు ఇస్తాం. గ్యాస్ సిలండర్ ధరను రూ. 500 తగ్గిస్తామని అన్నారు.
ఈ కార్నర్ మీటింగ్ లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్, మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, గంటా రాములు యాదవ్, ప్రకాస్ రావు, లంకా సైదయ్య, అక్బర్ అలీ, సతీష్, ఎండీ మునీద్, అన్నయ్య గౌడ్, రమేష్, మహేష్ , శ్రీనివాస్, భూపాల్లి డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**పాతపట్నం**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎంజీఆర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా తను చేసిన సంక్షేమ కార్యక్రమాలును, ప్రజా రంజక పాలనను కొనియాడారు అదేవిధంగా రానన్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ మెజార్టీతో గెలుపొంది మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఐదు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంజీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కాకినాడ**

రోజు రోజుకి పెరుగుతున్న ఎండల తీవ్రత నుండి బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటైన చలివేంద్రాన్ని సద్వినియోగపరచుకోవాలని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ ఫణీంద్ర పేర్కొన్నారు. రమణయ్యపేట రాయుడుపాలెం జంక్షన్ లో శ్రీ విశ్వ కాంతి పిరమిడ్ ధ్యాన మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటైన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రోజురోజుకీ ఎండల తీవ్రత పెరుగుతున్నందున దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన శ్రీ విశ్వ కాంతి పిరమిడ్ ధ్యాన మందిర నిర్వాహకులైన అడబాల శ్రీనివాస్ స్వర్ణ దంపతులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ధ్యానులు పాల్గొన్నారు.

## భార్యను కిరాతకంగా హతమార్చిన భర్త

**నంద్యాల**
నంద్యాల జిల్లా యనకండ్ల లో దారుణం జరిగింది. అనుమానం తో భార్యను విచక్షణ రహితంగా గొడ్డలితో తలపై నరికి భర్త నాగ ప్రసాద్ హతమార్చాడు. కుటుంబ కలహాల కారణంగా అప్పుడప్పుడు భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామంలో దారుణం చోటుచేసుకుంది నాగప్రసాద్ మాదవికి దంపతులకు కుమారుడు కుమార్తె సంతానం ఆరు సంవత్సరాల క్రితం నంద్యాల జిల్లా అవుకు మండలం రామాపురం గ్రామానికి ఇచ్చి వివాహం చేశారు నాగప్రసాద్ తరచుగా జులాయిగా తిరుగుతూ బానిస అలవాట్లకు పడ్డాడు. రెండు సంవత్సరాల క్రితం అత్త గారు ఊరు బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి వచ్చిన నాగ ప్రసాద్ రాత్రి యధావిధిగా గొడవపడి విచక్షణ రహితంగా బార్య మాదవిని గొడ్డలితో తలపై నరికి హత్య చేసాడు. మృతదేహానికి ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. నిందితుడు నాగప్రసాద్ పరారీలో వున్నాడు. బనగానపల్లె పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## పోలీసు కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ



**నంద్యాల**
నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల నంద్యాల జిల్లా పోలీసు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి ఆఫీసుకు సంబంధించిన రికార్డులు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఒకొక్క విభాగం వాటికి సంబందించిన రికార్డులను పరిశీలించారు. ఆఫీసు సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఇన్ వర్డ్,అవుట్ వర్డ్ రిజిస్టర్స్ ను తనిఖీ చేశారు తపాలకు సంబందించిన రికార్డులు సరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. తరువాత పోలీస్ సిబ్బంది మెడికల్ బిల్లుల రికార్డులను తనిఖీ చేసి పెండింగ్ బిల్లులను త్వరగా క్లియర్ చేసి సిబ్బందికి టైం కు అందించాలని ,ఆఫీసు లో పెండింగ్ ఉండకుండా చూసుకోవాలని ఆదేశించారు. పోలీసు సీనియారిటీకి సంబండిచిన రికార్డులు, వారి ప్రమోషన్ కు సంబందించిన రికార్డులను ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జాగ్రతగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రమోషన్ వచ్చేలా రికార్డులు ఉంచుకోవాలని ఆదేశించారు.ఈ ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అసిస్టెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నిజాముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాతపన
prajathapana.com

# కమలం నేతల పర్యటనలు

**హైదరాబాద్ :**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వచ్చే రెండు నెలల పాటు తెలంగాణలో కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యనేతల పర్యటనలు హోరెత్తనున్నాయి. దేశవ్యాప్తంగా చేపడుతున్న లోక్‌సభ ప్రవాసీ యోజనలో భాగంగా కేంద్రమంత్రులు రాష్ట్రంలోని 14 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో పర్యటించనున్నారు. ఇప్పటికే రెండు విడతలుగా ఈ యోజన పూర్తి కాగా, మూడో విడతకు ముఖ్యనేతలు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 23న చేవేళ్ల లోక్‌సభ పరిధిలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటించనున్నారు. అదేరోజు సాయంత్రం చేవేళ్లలో బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తారు. బీజేపీ కార్యాలయంలో లోక్‌సభ ప్రవాసీ యోజనలో భాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సంస్థాగత ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ కార్యక్రమ ప్రాధాన్యతపై దిశా నిర్దేశం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్ర మంత్రుల పర్యటనల సందర్భంగా ఏ ఎంపీ స్థానం పరిధిలో ఎక్కడెక్కడ బహిరంగసభల నిర్వహణతో పాటు స్థానిక ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యేలా కార్యక్రమాలు రూపొందించాలనే విషయమై చర్చించారు .రెండువిడతలుగా చేపట్టిన యోజనలో కార్యకర్తలను కలసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలనలు వంటివి ఉండగా, దానికి భిన్నంగా ఈసారి ప్రజలను నేరుగా కలుసుకునేలా మార్పులు చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఇంతవరకు గెలవని, రెండోస్థానంలో నిలిచిన, మిత్రపక్షాలకు కేటాయించిన 160 ఎంపీ స్థానాల్లో అత్యధిక సీట్లు గెలవాలనే లక్ష్యంతో లోక్‌సభ ప్రవాసీ యోజనను బీజేపీ అధినాయకత్వం రూపొందించిన విషయం తెలిసిందే. వీటిలో 40 స్థానాల్లో జరిగిన ప్రవాసీ యోజన సమావేశాలకు అమిత్‌షా హాజరయ్యారు.నడ్డా కూడా ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో పర్యటించారు, ఇక రాష్ట్రంలోని ఈ 14 సీట్లలో వారిద్దరూ కూడా తరచుగా పర్యటించాలని నిర్ణయించినట్టు చెబుతున్నారు. ఇక రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, ఇతర నేతల పర్యటనల సందర్భంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్టీ పటిష్టత, పోలింగ్ బూత్‌స్థాయి వరకు బలోపేతం వంటి సంస్థాగత అంశాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించారు. సమావేశంలో ప్రవాసీయోచన రాష్ట్ర ఇన్‌చార్జి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, పార్టీ నేతలు కాసం వెంకటేశ్వర్లు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, చింతల రామచంద్రారెడ్డి, లోక్‌సభ నియోజకవర్గాల కన్వీనర్లు, కో కన్వీనర్లు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు నివారణే లక్ష్యం

**జగిత్యాల,**



అగ్నితో మంటలు చిలరేగడం ,విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ తో ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తూంటా యని చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా సంబంధించే పేను ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా అగ్నిమాపక సేవలు శాఖ పనిచేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆన్నారు.. గురువారంతెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్ని మాపక సేవల శాఖ వారి అధ్వర్యంలో నేషనల్ ఫైర్ సర్వీస్ డే సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 20 తేది వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాలు ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొనీ,అగ్ని ప్రమాదం లో వాడే వివిధ పరికరాలు,మోటార్ సైకిల్ ను పరిశీలించారు.. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూవేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించడానికి అవకాశం ఎక్కువ అని,వాటిని నివారించడంలో అగ్ని మాపక శాఖ పాత్ర కీలకమైనది.అగ్ని ప్రమాదాల నివారణ విషయంలో ప్రజలకు అవగాహన తప్పనిసరి ఆని ఆన్నారు.101 నంబర్ కి ఫోన్ చేయటం ద్వారా అగ్నిమాపక శాఖ త్వరితగతిన చేరుకొని అగ్ని ప్రమాదాలని నివారించవచ్చునని ఆన్నారు.అగ్ని ప్రమాదాలు నివారించడానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం కూడా అందుబాటులోకి వచ్చిందని అన్నారు.అప్రమత్తత ద్వారా నే అగ్నిప్రమాదాలు నివారించవచ్చుని చెప్పారు.ప్రమాదాలు సంభవించినప్పుడు వేడి గాలి పొగ పైకి వెళు ్తందని,పోగలో చిక్కుకున్న వారు ముక్కును నేలకు పెట్టడం ద్వారా ఆక్సిజన్ దొరికి ప్రాణాలు కాపాడుకొచ్చిన,ప్రజలు కు అగ్ని ప్రమాదాల పై అవగాహన అవసరం అని అన్నారు.ఫైర్ సిబ్బంది ప్రాణాలు లెక్కచేయకుండా అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షిస్తారనీ వారి సేవలను ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంఛార్జి ఛైర్మెన్ గోలి శ్రీనివాస్,అగ్ని మాపక అధికారి కోమురయ్య,సిబ్బంది,కౌన్సిలర్ లు దాసరి లావణ్య ప్రవీణ్, బోడ్ల రాజు, ముస్కు నారాయణ రెడ్డి,అల్లే గంగసాగర్,తోట మల్లీకార్జున్,,కో ఆప్షన్ శ్రీనివాస్,ఆర్టీఏ జిల్లా మెంబర్ సుధాకర్ రావు,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,డిష్ జగన్,కొలగాని సత్యం,క్రిష్ణ రావు,అంజాయ్య గౌడ్,యూత్ పట్టణ ప్రధాన కార్యదర్శి శరత్ రావు,కూతురు శేఖర్,వంశీ బాబు,ఎల్ వెంకన్న,రవీందర్ రావు,భాస్కర్ రావు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసుల సేవలు అభినందనీయం

**ఒంగోలు**



క్షేత్ర స్థాయిలో పోలీసు శాఖ ప్రతినిధులుగా మహిళా పోలీసుల సేవలు అభినందనీయమని ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మార్చి నెలల్లో వార్డ్ మహిళా పోలీసు జీ మౌనిక విధి నిర్వహణలో అత్యుత్తమ పనితీరు కనబరచిన మహిళా పోలీసులను ప్రత్యేకంగా అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందచేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వార్డు, గ్రామ సచివాలయాల పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కల్గించే అంశాలు, బాల్య వివాహాలు నివారణ, ఈవ్ టీజింగ్, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యక్రమాల గురించి క్షేత్ర స్థాయిలో ఆరా తీసి ఉన్నతాధికారులకు సమాచారమివ్వడం, ప్రజలకు సీసీ కెమెరాలు ఆవశ్యకతను వివరించి ఇన్స్టలేషన్ చేయించటం, నంబర్ ప్లేట్ వాహనాలు, పోలీస్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్లు లేని ఆటోలను గుర్తించడం, కొత్త వ్యక్తుల యొక్క సమాచారాన్ని సేకరించటం, దిశ యాప్ డౌన్లోడ్ చేయించడం, సైబర్ క్రైమ్ మరియు జాబ్ మోసాలపై మీద అవగాహన కల్పించడం మొదలైన విధుల్లో చురుగ్గా పనిచేసినందుకు మార్చి నెలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన టాప్-5 గ్రామ/వార్డ్ మహిళా పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేసారు. జీ . మౌనిక, గిద్దలూరు పీఎస్., ఎం స్వర్ణ లత, పొన్నలూరు పీఎస్., ఎస్ అశ్విని, గిద్దలూరు పీఎస్., వి. రేణుక, గిద్దలూరు పీఎస్., ఈ . జయకమల, మార్కాపూర్ టౌన్ పీఎస్ లకు ప్రశంసాలందచేసారు.

# పలుగుపట్టి మట్టితవ్విన నారా లోకేష్

**కర్నూలు**



ఆదోని నియోజకవర్గం పెద పెండేకల్ శివారు ఎర్రచెరువువంకలో ఉపాధి హామీ కూలీలను టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం కలిశారు. కూలీల వద్ద ఉన్న గడ్డపార తీసుకొని మట్టిని తవ్వుతూ వారి కష్టాలు తెలుసుకున్నారు.

ఉపాధి హామీ కూలీలు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పనిచేస్తే రూ.150 కూలీ ఇస్తున్నారు. ఎండపొద్దున నీడకోసం కనీసం పరదా పట్టలు, మంచినీళ్లు కూడా ఏర్పాటుచేయడం లేదు. పెరిగిన ధరల కారణంగా ఇప్పుడిస్తున్న కూలీ ఏ మూలకూ సరిపోవడం లేదు. పనిదినాలు, కూలీ రేట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలి. మంచినీళ్లు, నీడ సౌకర్యం కల్పించాలి. గ్రామాల నుంచి పనిచేసే ప్రాంతాలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.. లోకేష్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చే ఉపాధి హామీ నిధులను కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వదిలిపెట్టలేదు. ఆంధ్రప్రదేశ్ లో రూ.261 కోట్ల ఉపాధి నిధులు దుర్వినియోగమైనట్లు కేంద్రమే చెప్పింది. ఉపాధి హామీ పథకంలో పేదల కష్టాన్ని వైసిపి నాయకులు మింగేస్తున్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో ఉపాధి పనులు చేసే పేదల కోసం నీడ ఏర్పాటుచేయడమే గాక ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో మజ్జిగ కూడా అందించాం. ఉపాధి పనుల కోసం గడ్డపారలు ఇవ్వడమేగాక, దూరాన్ని బట్టి అదనపు కూలీ చెల్లించాం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్రంతో మాట్లాడి ఉపాధి హామీ పనిదినాలు, కూలీ పెంచేందుకు చర్యలు తీసుకుంటాం.

వ్యవసాయ, అనుబంధ రంగాలకు ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లోనే ఆటపాటల విద్య

**జగిత్యాల,**

మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆట,పాటల ద్వారా విద్యను అందిస్తామని ఐసిడిఎస్ అర్బన్ సూపర్వైజర్ రాణి అన్నారు.గురువారం జగిత్యాల పట్టణంలోని 3 వ వార్డు చిలుకవాడ అంగన్వాడి కేంద్రంలో పూర్వ ప్రాథమిక విద్య వార్షికోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎల్. రాణి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 3 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో అందించడం జరుగుతుందని వివరించారు. ఆట,పాటల విద్య ద్వారా పిల్లల్లో శారీరక, మానసిక, నైపుణ్యాభివృద్ధి జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా అంగన్వాడి పిల్లలకు అసెస్మెంట్ కార్డులు అందించారు. అదేవిధంగా 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలతో మంచి అలవాట్లు,ఆటలు,పాటలు కథలు ,సృజనాత్మక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి టీచర్లు ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

# మునుగోడుకు నీరందించాలని సిపిఐ పాదయాత్ర

**యాదాద్రి భువనగిరి**

నల్గొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై కృష్ణ నదిపై చేపట్టిన ఎస్ఎల్బీసీ డిండి లిఫ్టులో భాగంగా చర్లగూడెం ప్రాజెక్టును పూర్తి చేసి మునుగోడు నియోజకవర్గనికి నీరు అందించాలని సిపిఐ పాదయాత్ర చౌటుప్పల్ మండల కేంద్రంలో ప్రారంభమైంది. పాదయాత్రకు సంబంధించి సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పల్ల వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడారు.

ఈరోజు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండల కేంద్రం నుండి చండూరు వరకు 300 కిలోమీటర్ల పాదయాత్ర కొనసాగుతుంది. చండూరులో ఈ యొక్క సభ యాత్ర ముగుస్తుంది. భారతదేశవ్యాప్తంగా బిజెపిని ఓడించాలి బిజెపి అన్ని రంగాల్లో విఫలమయింది. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ మార్చే విధంగా ప్రవర్తిస్తుంది. బిజెపి పార్టీ గవర్నర్లను అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తుంది. బిజెపి పార్టీకి దేశవ్యాప్తంగా 30 శాతం మంది శాసనసభ్యులు కూడా లేరు. అన్ని పార్టీలు ఐక్యంగా ఉంటే ఈ దేశంలో బిజెపి పార్టీని ఓడించడం సులభం. గత ఉప ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం లో బిజెపికి బలం లేదు,, డబ్బు ఉన్న నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందుబాటులో ఉన్నాడు కాబట్టి అన్ని ఓట్లు వచ్చాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో చైతన్యవంతులైన మునుగోడు ప్రజలు బిజెపిని ఓడించి అడ్డుకట్ట వేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత 2014లో 2018లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గానికి నీళ్లు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. మునుగోడు నియోజకవర్గానికి ఎక్కడినుండి నీళ్లు అందిస్తారు అనేది స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల వివాదాలను సృష్టిస్తుంది.. స్పష్టం చేయాల్సిన అవసరం వుంది. తెలంగాణలోని డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, నిరుద్యోగ భృతి, దళిత బంధు,యుద్ధప్రాతిపాదికన ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా బిజెపి పార్టీని ఓడించడానికి దేశంలోని ప్రతిపక్షాలన్నీ ఏకం కావాలి. మునుగోడు నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో సిపిఐ పాదయాత్ర కొనసాగుతుంది ఈ పాదయాత్రను మునుగోడు నియోజకవర్గం ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు

# గంగిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై మంగళవారానికి హైకోర్టు వాయిదా

**హైదరాబాద్ :**

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏ1గా ఉన్న ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. ఎర్రగంగిరెడ్డి బెయిల్ పిటిషన్ రద్దు కోరుతూ సీబీఐ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టులో విచారణ జరుగగా సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని హైకోర్టులో సీబీఐ వాదించింది. వివేకా హత్యకు కుట్ర చేసింది గంగిరెడ్డే అని.. వివేకను హత్య చేసింది గంగిరెడ్డే అని తెలిపింది. సీబీఐ దర్యాప్తుకు ముందు సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేయకపోవడం వల్లే గంగిరెడ్డి బెయిల్ పొందాడని కోర్టుకు సీబీఐ తెలియజేసింది. వివేకా హత్య కేసులో దర్యాప్తు కీలక దశలో ఉందని.. సుప్రీంకోర్టు పరిశీలన మేరకు ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌కు అర్హుడే కాదని సీబీఐ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.అయితే.. అన్ని అంశాలను పరిశీలించే గంగిరెడ్డి బెయిల్ రద్దుకు ఏపీ హైకోర్టు గతంలో నిరాకరించిందని ఎర్రగంగిరెడ్డి తరపు సీనియర్ లాయర్ శేషాద్రి నాయుడు తెలిపారు. వివేకా హత్యకేసుపై ప్రభావం చూపుతాడని, సాక్షులను బెదిరిస్తాడని ఊహించి గంగిరెడ్డి బెయిల్ రద్దు చెయ్యొద్దని అన్నారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణను ఈనెల 25కు వాయిదా వేసింది.కాగా.. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఏ-1గా ఉన్న ఎర్ర గంగిరెడ్డి అలియాస్ తుమ్మలపల్లి గంగిరెడ్డి. వివేకా హత్య కేసులో గంగిరెడ్డిని ఏపీ పోలీసులు 2019 మార్చి 28న అరెస్టు చేశారు. ఆ తర్వాత 90 రోజులు గడచినా చార్జిషీట్ దాఖలు చేయకపోవడంతో అదే ఏడాది జూన్ 27న గంగిరెడ్డికి డీఫాల్ట్ బెయిల్ వచ్చింది. ఏపీ పోలీసుల దర్యాప్తు ఆశించిన స్థాయిలో లేదని.. కేసును సీబీఐకి ఇవ్వాలని వివేకా కుమార్తె ఏపీ హైకోర్టును ఆశ్రయించగా.. కోర్టు సీబీఐకి అప్పగించింది. తదనంతరం గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సీబీఐ కోరగా... కోర్టు ఆ పిటిషన్ కొట్టివేసింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. తీవ్ర నేరారోపణలు ఉన్న కేసుల్లో స్పష్టమైన ఆధారాలు ఉంటే డీఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేయొచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. సీబీఐ పిటిషన్‌పై మెరిట్ ఆధారంగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకోవాలంటూ కేసును మళ్లీ ఏపీ హైకోర్టుకు రిమాండ్ చేసింది. తదనంతర పరిణామాల్లో వివేకా హత్య కేసు దర్యాప్తు తెలంగాణకు బదిలీ అయింది. ఈ క్రమంలోనే ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు చేయాలని సీబీఐ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టు నుంచి ఏపీ హైకోర్టుకు.. అక్కడి నుంచి తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయింది. తాజాగా గంగిరెడ్డి బెయిల్ రద్దు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగగా.. సీబీఐ వాదనలు వినిపించింది. తదుపరి విచారణను వచ్చే మంగళవారానికి హైకోర్టు వాయిదా వేసింది.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన ట్రాన్స్ జెండర్లు

**నిర్మల్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో ట్రాన్స్ జెండర్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని టౌన్ సిఐ మల్లేష్ ప్రారంభించారు. ట్రాన్స్ జెండర్ల సంఘం అధ్యక్షురాలు సిరి ఆధ్వర్యంలో వేసవితాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నిర్మల్ టౌన్ సిఐ రిబ్బెన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వేసవికాలంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషకరమని, ట్రాన్స్ జెండర్లు అయినప్పటికీ సేవాభవంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలని సూచించారు. ట్రాన్స్ జెండర్ సిరి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లమైన మేము ప్రజలమేనని, ప్రజలకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఈ చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు

**యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్షుద్ర పూజలు కలకలం రేపాయి. పాఠశాలకు రావాలంటే భయపడుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు బీబీనగర్ మండలం బట్టుగూడ గ్రామంలో పూజలు కలకలం లేపాయి. గురువారం ఉదయం పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులకు మరియు పిల్లలకు పాఠశాల ఎదురుగా జరిగిన పూజలను గమనించి భయభ్రాంతులకు గురై ఎక్కడి వారు అక్కడికి వెళ్లిపోయారు. పాఠశాలకు వచ్చిన ప్రధానోపాధ్యాయులకు విషయం తెలపడంతోటి పోలీసులకు సమాచారం అందించారు. గతంలో కూడా ఈ ప్రాంతంలో క్షుద్ర పూజలు జరుగుతున్నాయని కొందరు ఫిర్యాదులు కూడా చేశారు..

## మందు పాతర పేలి జవానుకు తీవ్ర గాయాలు

**రాయ్ పూర్**

చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా లో మావోయిస్టులు రెచ్చిపోయారు. మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి ఒక జవాన్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. బంగాపాల్ గ్రామం నుండి కూంబింగ్ కు న భద్రతా బలగాలు కూంబింగ్ కు బయలుదేరాయి. దారిలో మందుపాతర పేలింది. నెల్నార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటన చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడ్డ కుడియం సీతారాం అనే జవాన్ ను వైద్యం కోసం హెలికాప్టర్ ద్వారా రాయపూర్ తరలించారు.

## హుస్నాబాద్ లో చంద్రబాబు జన్మదినోత్సవం

**హుస్నాబాద్**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ కనుమరుగైందని అనడంలో వాస్తవం లేదని, దానికి ఈ మధ్య జరిగిన పార్టీ సమావేశాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడమే నిదర్శనమని టిడిపి హుస్నాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ అన్నారు. ప్రతి గ్రామంలో టిడిపి కార్యకర్తలు ఉన్నారని, పార్టీకి పునర్ వైభవం తీసుకురావడానికి అందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ స్థానం నుండి రానున్న ఎన్నికల్లో టిడిపి తరుపున సైకిల్ గుర్తుపై పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధిని నేటికీ రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు..

## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల నిర్వాకం

**వరంగల్**

ఒక ప్రభుత్వ పాఠశాలో ఉపాధ్యాయుల నిర్వాకం అందరిని ఆశ్చర్యపడింది. 8వ తరగతి విద్యార్థుల చేత 7, 9 వ తరగతి విద్యార్థుల పేపర్ల మూల్యాంకనం చేయించిన వైనమిది. -కరీమాబాద్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వెలుగుచూసింది. టీచర్లు వారి స్వంత పనులు చేసుకొంటూ విద్యార్థుల చేత మూల్యంకనం చేయిస్తున్నారు. 9వ తరగతి విద్యార్థుల బయోసైన్స్ జవాబు పత్రాలు 8వ తరగతి విద్యార్థుల చేత మూల్యాంకనం చేయించారు. ఈ -విషయం గమనించి ఓ విద్యార్థి తండ్రి నిలదీసాడు.

## క్లాస్ రూంలోనే కత్తితో పొడిచిన విద్యార్థి,

**రాజానగరం**

క్లాస్ రూంలో పిల్లలు ఒకరిని మరొకరు కత్తులతో దాడి చేసుకోవడం కలకలం రేపింది. వారు తొమ్మిదో తరగతి చదువుతుండగా ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. తూర్పుగోదావరి జిల్లాలోని రాజానగరంలో దారుణమైన ఘటన జరిగింది. రాజానగరం ప్రభుత్వ హైస్కూల్లో ఓ విద్యార్థిపై మరో విద్యార్థి కత్తితో దాడి చేశాడు. పరీక్ష జరుగుతుండగానే ఎక్సామ్ హాల్‌లో టీచర్ల ఎదుటే విద్యార్థి ఈ దారుణానికి ఒడిగట్టాడు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజానగరం ప్రభుత్వ హైస్కూల్‌లో పెంకే శ్రీహరి సాయి, ఉదయ్ శంకర్ అనే ఇద్దరు బాలురు తొమ్మిదో తరగతి చదువుతున్నారు. ఈ క్రమంలో ఈ రోజు ఉదయం పరీక్షా హాలులో పరీక్ష రాస్తుండగా శ్రీహరి సాయిపై ఉదయ్ శంకర్ అనే విద్యార్థి కత్తితో దాడికి తెగబడ్డాడు. అనంతరం ఉదయ్ అక్కడి నుంచి పరారయ్యాడు.

# విరూపాక్షకు భారీ ప్రిరిలీజ్ బిజినెస్




మెగా హీరో సాయి ధరమ్ తేజ్ చాలా రోజుల గ్యాప్ తర్వాత చేసిన సినిమా విరూపాక్ష. 2021 సెప్టెంబరులో బైక్ ప్రమాదానికి గురైన సాయి తేజ్.. కొన్నినెలల పాటు ఆసుపత్రికే పరిమితమయ్యాడు. ఆ తర్వాత కోలుకున్న అతడు.. చివరగా రిపబ్లిక్ మూవీలో నటించాడు. కాస్త గ్యాప్ తీసుకుని విరూపాక్షతో సందడి చేయనున్నాడు. ఈ మూవీ ఏప్రిల్ 21 శుక్రవారం నాడు థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లో మొట్ట మొదటి పాన్ ఇండియా మూవీగా ఇది రాబోతుంది. తెలుగు సహా కన్నడ, మలయాళ, హిందీ, తమిళ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రానికి సుకుమార్ శిష్యుడు కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహించాడు. సుకుమార్ ఈ మూవీకి స్ర్కీన్ ప్లే రాయడం విశేషం. దీంతో విరూపాక్ష ప్రీ రిలీజ్ బిజినెస్ భారీగా జరుగుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఫ్యాన్సీ రేట్లకు మూవీని కొనుగోలు చేస్తున్నారు. నైజాం ప్రాంతంలో సాయితేజ్ మూవీని రూ. 7 కోట్ల వరకు అమ్ముడుపోయిందని ట్రేడ్ వర్గాల అంచనా. సీడెడ్ ప్రాంతంలో రూ. 3 కోట్ల 70 లక్షలు, ఆంధ్ర ప్రాంతంలో రూ.8 కోట్ల యాభై లక్షలకు కొనుగోలు చేశారట. ఈ రకంగా చూసుకుంటే తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు రూ.19 పైగా ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలవుతున్న ఈ మూవీ కర్ణాటక సహా ఇతర భాషల్లో కోటి యాభై లక్షలకు అమ్మడైనట్లు సమాచారం. ఓవర్సీస్‌లోనూ కోటి యాభై లక్షలకు విక్రయించారట. దీన్ని బట్టి చూస్తే ఈ మూవీ ప్రపంచ వ్యాప్తంగా 22 కోట్ల 20 లక్షల ప్రీరిలీజ్ బిజినెస్ జరుపుకున్నట్లు సమాచారం. 23 కోట్ల 50 లక్షలు వస్తే బ్రేక్ ఈవెన్ సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నారు. సాయి ధరమ్ తేజ్ కెరీర్‌లో అత్యధికంగా ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగిన సినిమాగా విరూపాక్ష నిలిచింది. అతడు గత చిత్రాలైన రిపబ్లిక్‌కు రూ.12 కోట్లు, సోలో బతుకే సో బెటర్ 9 కోట్లు, ప్రతి రోజూ పండగే రూ.17 కోట్ల 80 లక్షల వరకు ప్రీ రిలీజ్ బిజినెస్ వరకు జరిగాయి. ఈ సినిమాలో సాయిధరమ్ తేజ్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా చేసింది. కాంతారా ఫేమ్ అజనీష్ లోక్ నాథ్ ఈ సినిమాకు స్వరాలు సమకూరుస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సినిమాను నిర్మిస్తున్నారు. సుకుమార్ ఈ చిత్రానికి స్కీన్ ప్లే అందిస్తున్నారు. కార్తిక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 21న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

# స్వచ్ఛమైన కుటుంబ కథాచిత్రం అన్నీ మంచి శకునములే




అన్నీ మంచి శకునములే ఒక స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రం అని... అన్ని వర్గాలను తప్పకుండా అలరిస్తుంది అని ఆ చిత్ర యూనిట్ తెలిపింది. తిరుపతిలోని ఓ ప్రయివేటు హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నీ మంచి శకునములే చిత్ర బృందం యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సినిమాలో మంచి కుటుంబ సంబంధ బాంధవ్యాలను చూపించామని దర్శకురాలు నందినీ రెడ్డి తెలిపారు. ఈ సారి వేసవికి చల్లని చిరుగాలిలా ఈ సినిమా మే 18న విడుదల చేస్తున్నామన్నారు. ఓ బేబీ సినిమా తరువాత చేసిన ఈ సినిమాలో మెసేజ్ అనేది ప్రత్యేకంగా చూపించలేదని.... ఓ మంచి విషయాన్ని హీరోహీరోయిన్లతో పాటు పలువురు సీనియర్ నటుల ద్వారా చెప్పామన్నారు.

ఈ చిత్రం నా నిజమైన జీవిత కథలా అనిపించిందని.... ఇంతకంటే రియల్ కథలో ఇప్పటి వరకు నేను నటించలేదని చిత్ర హీరో సంతోష్ శోభన్ తెలిపారు. ఈ చిత్రం యువతతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తుందన్నారు. కళ్యాణ వైభోగమే తరువాత దర్శకురాలితో ఈసినిమా తనకు రెండోదని... సీనియర్ నటులు, నటీమణులతో నటించినందుకు ఆనందంగా ఉందని చిత్ర హీరోయిన్ మాళవికానాయర్ తెలిపారు..







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950